తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం | పేజీలు - 12

# నిప్పుకనిక 'ఐలమ్మ'

- తెలంగాణ తల్లిగా కీర్తి ఐలమ్మ
- భూస్వాములపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్ ఐలమ్మ
- సెప్టెంబర్ 10న ఐలమ్మ 41వ వర్ధంతి
- తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా సభలు, వేడుకలు





**పాలకుర్తి, సెప్టెంబర్ 09(జనంసాక్షి)** ఐలమ్మ ఒక ఉద్యమ నారీ, ఆ పేరే ఉద్యమంగా కొనసాగుతున్నది. అనేక పోరాటాలకు ఆమె ప్రేరణగా నిలుస్తుంది. తెలంగాణ తల్లిగా కీర్తిం చబడుతున్నది. నిజాం హయాంలో నియతృత్వ పాలనపై తిరుగుబాటు చేసింది. భూ పోరాటాన్ని నిర్వహించి విస్నూర్ దేశముఖ్ రామచంద్రారెడ్డికి ముచ్చెమటలు పట్టించి చరిత్ర సృష్టించింది. వీర తెలంగాణ రైతాంగ విప్లవోద్యమంలో ఐలమ్మ వీరోచిత పోరాటం నిత్యం బడుగుజీవుల నోళ్లలో నానుతూనే ఉన్నది. ఐలమ్మ మరణించి 41 ఏండ్లవుతున్న ప్రజల మధ్య ఐలమ్మ బతికే ఉన్నది. సెప్టెంబర్ 10న జనగామ పోరుబిడ్డ చాకలి ఐలమ్మ వర్ధంతి సభలను తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక, మహిళ సంఘాలు నిర్వహించ నున్నాయి. ఈ నేపథ్యంలో ఐలమ్మను స్మరించుకుందాం.... ఐలమ్మ పుట్టింది చాకలి కులంలో. కులవృత్తి చేసుకొని దొరలకు వెట్టి చేసి బతికే కుటుంబాల్లో ఐలమ్మ కుటుంబం ఒకటి. ఐలమ్మ ప్రస్తుత వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కిష్టపురంలో జన్మించింది. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి ఐలమ్మ కోడలుగా వచ్చింది. ఆమె అత్త, మామలు సాయమ్మ, లచ్చయ్యకు ఐదుగురు కుమారులు ఐలమ్మ భర్త నర్సయ్యతో పాటు ఆమె మర్ధులు సోంమల్లయ్య, లక్ష్మీనర్సయ్య, అబ్బయ్య, రామయ్య ఉన్నారు. ఆమె వివాహం అయ్యే నాటికి ఉమ్మడిగానే ఉన్నారు. ఆ సమయంలో ఆమె పాలకుర్తికి వచ్చేనాటికి బానిస బతుకులు తప్ప ప్రశ్నించే రోజులు లేవు. కుల వృత్తిపై ఆధారపడి ఐదుగురు కొడుకులను, ఒక కూతురును పోషించుకునే పరిస్థితి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని అనుకున్నది ఆ కుటుంబం. పాలకుర్తిలో మల్లంపల్లికి చెందిన మక్తేదారు కొండ్రాావుకు చెందిన భూమి ఉండగా దానిని కౌలుకు తీసుకొంది. ఐలమ్మకు కొండ్రాావు తల్లి జయప్రధదేవి కౌలుకిచ్చింది. ఒక మహిళగా కుటుంబ బాధ్యతలు తెలిసిన జయప్రదదేవి ఐలమ్మకు అండగా నిలబడింది. కుల వృత్తితో పాటు భర్త నర్సయ్య, అప్పటికే ఎదిగిన కొడుకులు సోమయ్య, లచ్చయ్యలతో వ్యవసాయాన్ని పండుగులా మార్చింది. ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుం టున్న నేపథ్యంలో భూస్వాముల నుంచి వత్తిళ్లు వచ్చాయి. స్థానిక పోలిస్ పటేల్ వీరమనేని శేషగిరిరావుతో ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. ఐలమ్మ భూమిలోకి వెళ్లాలంటే పోలిస్ పటేల్ భూముల్లోంచే వెళ్లాలి. దారి లేదు. ముందుగా తన పోలంలో పని చేశాకే తర్వాత మీ భూముల్లో పని చేసుకోవాలని శేషగిరిరావు ఆదేశించాడు. దాన్ని దిక్కరించి మిగతా 17లో..





## హత్య కేసులో నిందితుల అరెస్టు

**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :** నిర్మానుష్య ప్రాంతాల్లో ఏకాంతంగా ఉండే జంటలను బెదిరించి, వీడియోలు తీసి డబ్బులు వసూలు చేస్తున్న ముఠా సభ్యులను మరియు వారి ఘర్షణలో మేకల గౌతమ్ అనే వ్యక్తిని కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసిన నలుగురు నిందితులను మామునూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివరాలను అంకిత్ కుమార్, శాన్వార్, డీసీపీ–ఈస్ట్ జోన్, వరంగల్ వివరంగా వెల్లడించారు.

తిమ్మాపూర్ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన సామల పవన్ (25), ఈద జానకి రామ్ (22), ముద్దేపాక మనోజ్ (21) మరియు ఎస్‌డి. హుస్సేన్ (24) లు గత కొంత కాలంగా ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరు భట్టుపల్లి, అమ్మవారిపేట శివారు ప్రాంతాల్లో బైక్ పై తిరుగుతూ, ఏకాంతంగా ఉన్న జంటలను మీషో ద్వారా కొనుగోలు చేసిన కత్తితో బెదిరించి, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెడతామని డబ్బులు వసూలు చేసేవారు. గత నెల 30న రాత్రి భట్టుపల్లి రోడ్డు వద్ద ఒక అబ్బాయి అమ్మాయి పేరు వెల్లడించలేదు (వివరాలు గోప్యము గా ఉంచనయినది) వారిని బెదిరించి సెల్ ఫోన్ లో వీడియో తీయడంతో ఈ వివాదం మొదలైంది. ఆ తదుపరి రోజుల్లో పైన పేర్కొన్న వ్యక్తి యొక్క మిత్రులు అయిన రోహిత్ ను (ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 04 వరకు) నేరస్తులు బెదిరింపులు మరియు బీర్ల బాటిళ్లు/డబ్బులు డిమాండ్ చేయడంపై రోహిత్, అతని బావమరిది మేకల గిరిధర్‌లతో ఈ ముఠాకు ఫోన్లలో తీవ్ర గొడవ జరిగింది. హత్య ఉదంతం (సెప్టెంబర్ 04, 2026 రాత్రి)సెప్టెంబర్ 04న రాత్రి గొడవ ముదరడంతో, నిందితులు సామల పవన్, ఈద జానకి రామ్, ముద్దేపాక మనోజ్, మరియు ఎస్‌డి. హుస్సేన్ లు ముందస్తు పథకం ప్రకారం కత్తితో వారి పల్సర్ బైక్‌లపై బయలుదేరారు. ముందుగా హంస బేకరీ వద్ద, ఆపై ఖమ్మం-వరంగల్ బైపాస్ రోడ్డులోని బేస్తం చెరువు వైపు వెళ్లే మట్టి రోడ్డు వద్ద మిగతా -17లో..

# రూ.37 లక్షల స్కెచ్‌కు బ్రేక్!

- మేడిపల్లి వ్యవహారంపై 'జనంసాక్షి' కథనానికి స్పందన..
- విచారణ అధికారిని కేటాయించాం..
- నివేదిక సమర్పిస్తారు : డీఎల్‌పీఓ మల్లికార్జున్‌రెడ్డి..
- రూ.15 లక్షల్లోపు పనులకు రూ.37 లక్షలు ఎలా మంజూరు?
- ఫోర్జరీ సంతకాలపై విచారణలో తేలాల్సిన అసలు గుట్టు..
- హడావుడిగా కొత్త వీఎస్‌సీ కమిటీ ఏర్పాటు వెనుక ఆంతర్యమేంటి?
- సర్పంచ్ భర్త వ్యవహారంపై వీడని అనుమానాలు..?





జనంసాక్షి
వరంగల్ - ఆదిలాబాద్
పేజీలు - 12
కమిటీ మారింది.. ఫోర్జరీ సంగతేంటి?



జనంసాక్షి
వరంగల్ - ఆదిలాబాద్
పేజీలు - 12
మేడిపల్లిలో ఘరానా మోసం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీలో రూ. 37 లక్షల ఐటీడీఏ పనుల వ్యవహారంపై 'జనంసాక్షి' వరుస కథనాలు అధికార యంత్రాంగాన్ని కదిలించాయి. ఫోర్జరీ సంతకాలు, అనుమానాస్పద తీర్మానాలు, వీడీసీ కమిటీ ఏర్పాటు, నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టారన్న ఆరోపణలపై తాజాగా అధికారులు స్పందించారు. ఈ వ్యవహారంపై విచారణ అధికారిని కేటాయించామని, ఆయన సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పిస్తారని డీఎల్‌పీఓ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. దీంతో ఇంతకాలం తెరపైకి రాని పలు ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయా? అన్న చర్చ మొదలైంది.

### సుమారు రూ.15 లక్షల్లోపు పనులకు రూ.37 లక్షలు ఎలా?

మేడిపల్లి గ్రామంలో రూ. 10 లక్షల లోపు వ్యయంతో పూర్తయ్యే పనులకు ఏకంగా రూ. 37 లక్షలు ఐటీడీఏ నుంచి ఎలా మంజూరయ్యాయి? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. పనుల ఎంపిక నుంచి ప్రతిపాదనలు, వీడీసీ తీర్మానాలు, అనుమతులు, నిధుల మంజూరు వరకు ఏ నిబంధనల ప్రకారం ప్రక్రియ సాగిందో అధికారులు తేల్చాల్సి ఉంది. ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరైన వ్యవహారంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారా? గ్రామసభ ఆమోదం ఉందా? వీడీసీ కమిటీ తీర్మానాలు నిజమైనవేనా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

### తెరచాటు వ్యవహారంపై ఆరోపణలు..

ఈ మొత్తం వ్యవహారంలో సర్పంచ్ భర్త తెరచాటున చక్రం తిప్పారని, పంచాయితీ కార్యదర్శితో కుమ్మక్కై వ్యవహారాన్ని నడిపించారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. మిగతా 17లో..

# యూరియా ఉన్నా రైతులకు అందని వైనం

### యాప్‌లో నిల్వలు కనిపించడం లేదంటూ రైతుల ఆవేదన



**నల్లబెల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని సొసైటీలు, ఎరువుల దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్నప్పటికీ రైతులకు అందుబాటులోకి రావడం లేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబారావు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వారం రోజులుగా నల్లబెల్లి పరిధిలోని వివిధ గోదాముల్లో సుమారు 800 బస్తాల యూరియా నిల్వలు ఉన్నాయని, అయితే రైతులు యాప్‌లో బుక్ చేసుకునే సమయంలో సంబంధిత దుకాణాల్లో యూరియా నిల్వ ఉన్నట్లు చూపించడం లేదని తెలిపారు. యూరియా కోసం రైతులు దుకాణాల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి బి. రజితను సంప్రదించగా సరైన సమాధానం లభించలేదని సాంబారావు పేర్కొన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంటకు యూరియా అవసరం ఉన్నప్పటికీ, నిల్వలు ఉన్న దుకాణాల్లో వాటిని రైతులకు ఎందుకు అందుబాటులోకి తీసుకురావడం లేదని ప్రశ్నించారు. యాప్‌లో నిల్వల వివరాలు సక్రమంగా కనిపించేలా చర్యలు తీసుకుని, యూరియాను రైతులకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నల్లబెల్లిలో ఉన్న యూరియా నిల్వలను రైతులకు అందించేలా జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే రైతులతో కలిసి నల్లబెల్లి ఏవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పరికి కోర్నెల్ పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో గణేశ్ మండపాల వివరాలు నమోదు చేసుకోవాలి

### కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి



**కుబీర్, సెప్టెంబర్ 9, (జనంసాక్షి):** రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కుబీర్ మండలంలోని గణేశ్ ఉత్సవ నిర్వాహకులు తమ మండపాల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి సూచించారు. తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్‌లోని '2026 వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర మరియు నిమజ్జనం' విభాగంలో ఈ వివరాలను పొందుపరచాలని ఆయన పేర్కొన్నారు. మండపం ఏర్పాటు చేసే స్థలం, ప్రతిష్టించే గణేశ్ విగ్రహం పరిమాణం, ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలతో పాటు నిమజ్జనం, ఊరేగింపు తదితర సమాచారాన్ని ముందుగానే పోర్టల్‌లో నమోదు చేయాలని ఎస్సై స్పష్టం చేశారు. ఇలా ముందస్తు సమాచారం అందించడం వల్ల శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర భద్రతా ఏర్పాట్లు సమర్థంగా చేపట్టేందుకు వీలవుతుందని ఆయన వివరించారు. తుది నిమిషం వరకు వేచి చూడకుండా నిర్వాహకులందరూ త్వరితగతిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి, ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్సై కృష్ణారెడ్డి కోరారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్



**సారంగాపూర్, సెప్టెంబర్9(జనం సాక్షి)** ప్రజలకు సకాలంలో నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్ సూచించారు. బుధవారం సారంగాపూర్ మండలంలోని జామ్, కౌట్ల, మలక్ చించోలి మరియు స్వర్ణ ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్ సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, రికార్డులు మరియు ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య ఉప కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు అవసరమైన వైద్య సేవలను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, చిన్నపాటి అనారోగ్యాలకు సకాలంలో చికిత్స అందించాలని, అసంక్రమిక వ్యాధుల (చీజణ) స్క్రీనింగ్‌ను లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు మరియు ఇతర అవసరమైన వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలు పూర్తిస్థాయిలో అందేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం మండలంలో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్ర భవనాలను పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతను పరిశీలించి, పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పూర్తి చేసి, ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి బారె రవీందర్, డీపీఓ రామచందర్, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలి

### మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ



**మల్హర్, సెప్టెంబర్ 09( జనం సాక్షి)** జిల్లా కేంద్రంలో గురువారం రోజు కలెక్టర్ ఆఫీసులో ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేయాలని జిల్లా సర్పంచుల మీటింగ్‌లో మాట్లాడుతున్న మలహర్రావు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్, కొండం పేట సర్పంచ్ బెల్లంకొండ జోష్ణ షరీన్ రావు,మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య, పెద్దతుండ్ల సర్పంచ్ బండారి నరసింగరావు, తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి పాల్గొనడం జరిగింది.

# ఎస్సారెస్పీ నీటి విడుదలకు సుదర్శన్ రెడ్డి సానుకూల స్పందన

### సరస్వతి కాలువకు నీరు విడుదల చేయాలనీ ప్రభుత్వ సలహాదారుని కోరిన మాజీమంత్రి అల్లోల



**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** ఎస్సారెస్పీ నుంచి సరస్వతి కాలువకు సాగునీటిని విడుదల చేయాలని మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రైతుల సాగునీటి ఇబ్బందులను సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో సరస్వతి కాలువకు నీరు విడుదలయ్యే అవకాశం ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండటంతో ఎస్సారెస్పీలో నీటి నిల్వలు తగ్గాయని, దీంతో నీటి విడుదలలో కొంత జాప్యం జరిగిందన్నారు. రైతుల సమస్యను మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు సుదర్శన రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించినట్లు లక్ష్మణ చందా పిఎసిఎస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి తెలిపారు. రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పంటలను దృష్టిలో ఉంచుకుని సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం రైతులకు ఊరటనిచ్చే విషయమన్నారు. సమయానికి సాగునీరు అందితే పంటలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తున్నారని ఎర్ర రఘునందన్ రెడ్డి తెలిపారు. ఈ విషయంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకట్ రాజు, సర్పంచులు బూసి ముత్యం, పసుపుల నరేష్, గంగాధర్, ఓస రాజు, ఉప సర్పంచ్ సురేష్ రెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గొంతుక కాళోజీ

- రజాకార్ల అణిచివేతకు వ్యతిరేకంగా కలం పట్టి ఎదురించిన గొప్ప వ్యక్తి కాళోజి
- ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం ఎంపిడివో గుండె బాబు




**కమలాపూర్, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :-** తెలంగాణ తొలిపొద్దు కాళోజీ నారాయణ రావు అని ఎంపిడివో గుండె బాబు అన్నారు. బుధవారం కాళోజీ జయంతి సందర్భంగా ఎంపిడివో కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదురొస్తే నా గొడవకు సంతృప్తి,అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి అని కాళోజీ రాసిన నా గొడవ రచనలు ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణ రావు అని అన్నారు. అన్యాయాలను,అక్రమాలను తన రచనల ద్వారా ఎండగట్టిన మహోన్నతమైన వ్యక్తి కాళోజి అని కొనియాడారు. తెలంగాణ భాష,యాస, సంస్కృతి పరిరక్షణ కు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శమని,ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి, మండల కార్యాలయ పర్యవేక్షకులు కరణ్ సింగ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 16న ఉట్నూర్ ఐటిడిఏ ముట్టడిని జయప్రదం చేయండి

### ఆదివాసి హక్కుల పోరాట సమితి 'తుడుందెబ్బ' పిలుపు



**తాండూర్, సెప్టెంబర్ 09(జనం సాక్షి )**ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, ఈ నెల సెప్టెంబర్ 16వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఉట్నూర్ ఐటిడిఏ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను తాండూరు మండల కేంద్రంలో తుడుందెబ్బ మరియు ఆదివాసి అనుబంధ సంఘాల నాయకులు ఉమ్మడిగా విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా ఆదివాసీల హక్కుల అణచివేత, ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వం స్పందించకపోవడంతోనే ఈ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు స్పష్టం చేశారు. ఆదివాసీల ఆత్మగౌరవాన్ని, చట్టబద్ధమైన హక్కులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రధాన డిమాండ్లు:లంబాడీల రిజర్వేషన్లపై జ్యుడీషియల్ కమిషన్: 1976 నుండి 2026 వరకు అక్రమంగా ఎస్టి జాబితాలో కొనసాగుతున్న లంబాడీల రిజర్వేషన్ అంశంపై జ్యుడీషియల్ కమిషన్ నియమించాలి. ఆర్టికల్ 342 ప్రకారం ఆమోదం లేని లంబాడీలను ఎస్టి ల నుండి తొలగించాలి.సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్: 5వ షెడ్యూల్ ప్రాంతంలో జీవో 57 ప్రకారం ఐటిడిఏల ద్వారానే సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ విధానంలో పరిపాలన సాగించాలి. గతంలో ఉన్న పూర్తి 29 శాఖలను పునరుద్ధరించాలి.ఉద్యోగ నియామకాలు ఱ ప్రమోషన్లు: ఏజెన్సీలోని 29 శాఖల్లో జీవో "3"తో సహా ఆదివాసీలకు ప్రత్యేకంగా ఉన్న ఉద్యోగాలను ఆర్టికల్ 19 (ఈ) ప్రకారం, (ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్) ఆమోదంతో భర్తీ చేయాలి. బదిలీలు, ప్రమోషన్లు అన్నీ ఐటిడిఏల ద్వారానే జరగాలి.చట్టాల రక్షణ -- జీవో 317 రద్దు: సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలకు మినహాయింపునిస్తూ, వివాదాస్పద జీవో 317 చట్టాలు, ప్రక్రియలను తక్షణమే రద్దు చేయాలి.పోడు భూములకు పట్టాలు ఱ గిరి వికాస్: ఆదివాసీలపై అటవీ శాఖ అధికారుల దాడులు ఆపాలి. పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి. ప్రతి రెండు ఎకరాలు ఉన్న గిరిజన రైతుకు 'గిరి వికాస్' కింద ఉచితంగా బోర్లు వేయించాలి.1/70 చట్టం పరిరక్షణ: ఏజెన్సీ ప్రాంతాల్లో ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ (1/70) చట్టాన్ని రద్దు చేసేందుకు జరుగుతున్న కుట్రలను ప్రభుత్వం తిప్పికొట్టాలి.స్థానిక అభ్యర్థులకు 75% కోటా: ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్వహించే ఖూజ మరియు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలలో 75% పోస్టులను స్థానిక ఏజెన్సీ ఆదివాసి అభ్యర్థులతోనే భర్తీ చేయాలి.సాగునీటి హక్కు: గోదావరి నదిపై ఉన్న కాళేశ్వరం, అన్నారం, మేడిగడ్డ, దేవాదుల, తుపాకులగూడెం, సీతారామ ప్రాజెక్టుల ద్వారా మైదాన ప్రాంతాలకు నీరు ఇస్తున్నట్లే, నీటి సౌకర్యం లేని ఆదివాసీల భూములకు మూడు పంటలకు సాగునీరు అందించాలి.అక్రమ వడ్డీ వ్యాపారాల నిరోధం: ఏజెన్సీ ప్రాంతాల్లో విచ్చలవిడిగా మారిన వడ్డీ వ్యాపారాలపై 1960 వడ్డీ వ్యాపారాల నిరోధక చట్టం ప్రకారం సుమోటోగా కేసులు నమోదు చేసి, బాధ్యులను కఠినంగా శిక్షించాలి.మహాదేవపూర్‌లో ఐటిడిఏ: ఆదివాసీల పరిపాలనా సౌలభ్యం కోసం మహాదేవపూర్‌లో ప్రత్యేకంగా కొత్త ఐటిడిఏను ఏర్పాటు చేయాలి.పరిశ్రమల్లో ఉద్యోగాల వాటా: కేటీపీస్ పాల్వంచ, బీటీపీఎస్ మణుగూరు, బీపీల్ భద్రాచలం, సింగరేణి, దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ, నవభారత్ మరియు బార్జాల కర్మాగారాల్లో ఆదివాసీలకు దక్కాల్సిన వేలాది ఉద్యోగాలు, కరెంట్ మరియు ఉపాధి నిధుల వాటాను ప్రభుత్వం తక్షణమే తేల్చాలి.ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో తుడుందెబ్బ తాండూరు మండల అధ్యక్షులు యాపాల సమ్మయ్య, రాష్ట్ర కార్యదర్శి మండిగ రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మణికుమార్, మంచిర్యాల జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు కుర్సెంగ బాపు రావు, సర్పంచులు మాడవి ప్రభాత్ రావు, గాట్ల ర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి బుర్స ప్రవీణ్, ఆదివాసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు పసుల ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి అల్లకొండ అంజి, కొలవార్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గొలిశెట్టి బాపు, మరియు నాయకులు మీసాల సన్యాసి, సాయి, భీమేశ్, ప్రశాంత్, లింబరావు, మారుతి, దేవరావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల అదుపులో అందరూ భాగస్వాములు అవ్వాలి

### షీ టీం ఎస్సై రామారావు




**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 09 (జనం సాక్షి):**నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ ఎస్సై రామారావు అన్నారు. జే ఎస్ యం విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ ఎస్సై రామారావు మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై,అవగహన కలిగివుండాలని మరియు మహిళలు ఒంటరిగా తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ-సేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలని, టీ-సేఫ్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్టైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జే ఎస్ ఎ స్కూల్ డైరెక్టర్ రమేష్ రావు ప్రిన్సిపాల్ శ్రీదేవి అడిమిన్ సతీష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కచ్చితమైన వేతనం ఇచ్చే వరకు పోరాటం



**ఖానాపూర్ సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**ఖచ్చితమైన వేతనం 18 వేల రూపాయలు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని ఆశ వర్కర్లు స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. చలో అసెంబ్లీ తలపెట్టిన ఆశ వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేసి ప్రభుత్వం పోలీసు బలాన్ని ఉపయోగించుకోవడం ఏమాత్రం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో తమకు ఖచ్చితమైన వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు అది పెడచెవిన పెట్టడం ఏమాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా అసెంబ్లీలో ఖచ్చితమైన వేతనం ఆశ వర్కర్లకు 18 వేల రూపాయల వేతనం ఇచ్చే విధంగా తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరవదిక సమ్మెలు, దశల వారి ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, పెంబి మండలాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9 ( జనం సాక్షి):** మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న లింగగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడిదం కట్టస్వామిని ఘనంగా సన్మానించారు. బుధవారం మండలంలోని లింగగిరి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులు కట్ట స్వామిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్ట స్వామి పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్, వార్డు సభ్యులు కాయితోజు హైమ, పెరమాండ్ల సునీత, తాడెం ప్రభాకర్, మల్లం సాగర్, పులి కవిత, మాదారపు నరసింహులు, కర్నాల అఖిల్, ఈసంపల్లి మమత, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిది పేదలకు వరం

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది క్రిష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9 ( జనం సాక్షి):** మండలంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చేరితే వారికి ప్రభుత్వం అండగా ఉండి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను జారీ చేస్తుందని వారు అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పొందిన వారిలో హంసభద్రయ్య రూ. 84 వేల 500, ఎదురబోయిన హైమ రూ.54 వేలు,ఎల్లగౌడ్ రూ.36 వేల 500, చిరబోయిన మౌనిక రూ 25వేలు, రాజకోటి బిక్షపతి రూ.54వేల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీను, మార్కెట్ డైరెక్టర్ కోరె కూమారస్వామి, కుండె కుమార స్వామి, మెంతుల రమేష్, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, జోరు వీరయ్య, కొమురయ్య, వార్డు సభ్యులు లక్క రాజు, యువ నాయకులు వనపర్తి శోభన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి క్వింటాల్ బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9 ( జనం సాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన పాత్రికేయుడు తాళ్ల సురేందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి సురేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి పరమశించారు. సురేందర్ రెడ్డి కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించారు. అనంతరం సురేందర్ రెడ్డి తండ్రి సాంబ రెడ్డి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్, గ్రామ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకన్న, సంతోష్, వెంకన్న, కన్నం వెంకన్న, యాట శ్రీనివాస్, ఆకుల మహేష్, మంద శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

### టి కిషన్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఔట్రీట్ వర్కర్




**గోవిందరావుపేట సెప్టెంబర్09( జనం సాక్షి) :** ప్రజలు ఎయిడ్స్ పై అవగాహన పెంచుకోవాలని ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అవుట్రీట్ వర్కర్ టి కిషన్ అన్నారు. బుధవారం గాంధీనగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో ఔట్రిచ్ వర్కర్ కిషన్ 30 మందికి హెచ్ఐవి పరీక్షలు చేశారు. వారికి సుఖ వ్యాధులు టీవీ వ్యాధుల గురించి అవగాహన కలిగించడం జరిగింది. గ్రామంలో డోర్ టు డోర్ విజిట్ చేసి కరపత్రాలతో అవగాహన కలిగించడం జరిగింది. హెచ్ఐవి వ్యాధి అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని వివరించి చెప్పారు ఈ వ్యాధి కేవలం నాలుగు మార్గాల ద్వారానే వస్తుంది అని చెప్పారు .

1) సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్ల
2) కలుషితమైన సూదులు ఇంజక్షన్ల ద్వారా
3 పరీక్షించని రక్త మార్పిడి వల్ల
4 హెచ్ఐవి తల్లి నుండి పుట్టబోయే బిడ్డకి

ఈ నాలుగు మార్గాల ద్వారానే వస్తుంది అని చెప్పారు ఎయిడ్స్ రహిత తెలంగాణగా చేయడానికి ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎయిడ్స్ పై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను ప్రేమతో ఆదరిద్దాం వారిపై వివక్షత చూపకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ నేమ్ వెంకటమ్మ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్లను అర్హులైన వారికి ఇవ్వాలి

### శాసనమండలిలో ప్రస్తావించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 09 (జనం సాక్షి)** వరంగల్ దేశాయిపేటలో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను బీపీఎల్ కింద అర్హత కలిగిన తూర్పు జర్నలిస్టులకు కేటాయించాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య శాసనమండలిలో ప్రస్తావించారు. దేశాయిపేటలో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పటికే సిద్ధంగా ఉన్నప్పటికీ, అర్హులైన జర్నలిస్టులకు అందకపోవడం పట్ల ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బీపీఎల్ పరిధిలోని అర్హులైన జర్నలిస్టులను గుర్తించి ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి నివాస సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్సీ సారయ్య కోరారు.

# వీవో బిల్డింగ్ నిర్మాణ పనులకు భూమి పూజ



**చిట్యాల, సెప్టెంబర్ 09(జనం సాక్షి ):** మండలంలోని కైలాపూర్ గ్రామంలో వీవో బిల్డింగ్ నిర్మాణ పనులకు సర్పంచ్ కొడారి ఓదెలు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళ సంఘాల సమావేశాల నిర్వహణతో పాటు గ్రామంలోని మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ భవన నిర్మాణ పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి చేపడుతున్న నిర్మాణ పనులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. భవనం పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈఈ అరుణ, ఏపీఎం కోటేశ్వర్, ఉపసర్పంచ్ చింతల లక్ష్మీ సదానందం, వీవో గ్రామ అధ్యక్షురాలు మేకల పద్మ, వార్డు సభ్యులు చింతల మొగిలి, వేముల మమతా-హరీష్, తాత సమ్మక్క జట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య




**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 09 (జనం సాక్షి):** మాజీసీఎం కేసీఆర్ పై ప్రాణహాని కలిగించేలా వ్యాఖ్యలుచేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, బిఆర్ఎస్ అధినేత కె చంద్రశేఖర్ రావుపై షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసినట్లు పేర్కొన్న తీవ్రఅభ్యంతరకర వ్యాఖ్యలపై తెలంగాణ తొలిఉపముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ తాటికొండ రాజయ్య బుధ వారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో పిటిషన్ సమర్పించా రు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయవిమర్శలకు హద్దులు ఉంటాయని, కానీ ఒక ప్రజా ప్రతినిధి స్థాయిలో ఉన్న వ్యక్తి ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత పై ప్రాణహాని కలిగించేల వ్యాఖ్యలు చేయడం అత్యంత తీవ్రమైన విషయమని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇవి కేవలం వ్యక్తిగత వ్యాఖ్యలు గా కాకుండా ప్రజా శాంతిభద్రతలకు, కేసీఆర్ వ్యక్తిగత భద్రతకు ముప్పుకలిగించే అంశంగా పరిగణించి తక్షణమే విచారణ చేపట్టాలని కోరారు. అంతేకాకుండా, ఈ వ్యాఖ్యలకు ఇతర కాంగ్రెస్ నాయకుల మద్దతు, ప్రోత్సా హం లేదా ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలో కూడా విచారణ జరిపించాలని కోరారు. రాజకీయంగా ఎదుర్కోలేక మాటల తో, బెదిరింపులతో భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. రాజకీయవిమర్శలకు బిఆర్ఎస్ భయపడదని, ప్రాణహాని కలిగించే వ్యాఖ్యల ను మాత్రం ఉపేక్షించేది లేదని చట్టం తన పని తాను చేయాలని అధికారంలో ఉన్నామని ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు,చట్టం చూస్తూ ఊరుకోరని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనా అస్తవ్యస్తంగా ఉన్నదని, అసెంబ్లీ సమావేశాలకు వెళ్లిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మేన్ గేట్ దగ్గర ఆపిన కాంగ్రెస్ ప్రభుత్వం, కేసీఆర్ ఇంటిని వంద దప్పలతో ముట్టడించిన కాంగ్రెస్ నాయకుల పై ఎందుకు కేసులునమోదు చేయడంలేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చ కపోవడంతో అన్ని వర్గాల వారు అసెంబ్లీ ముందు ధర్నాలు చేస్తున్నారని అన్నారు. దళితులను ఏనాడు పట్టించుకోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈరోజు బిఆర్ఎస్ ను విమ ర్శించడం సిగ్గుచేటు అన్నారు.రావణ కష్టంగా మారిన తెలంగాణలో రాష్ట్రపతి పాలన విధించాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కనకం గణేష్, కౌన్సిలర్స్ తాటికొండ మధు, చల్ల రమ్య- రఘు రెడ్డి,పొన్న రాజేష్,పొన్న రాజేష్,అనిల్, మాజి సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మాజి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, నాయకులు మారెపల్లి ప్రసాద్, గుండె మల్లేష్,గుండె రంజిత్,శీలం శ్యామ్, ఎండి జబ్బార్, కుంభం కుమార్, నాగపూరి పావని, జ్యోతిరెడ్డి, మారేడుపాక రమాదేవి, సుజాత, గట్టు సాయి కృష్ణ, ప్రవీణ్, హీరా సింగ్, చిట్టిబాబు, శ్రీనివాస్ తాటికాయల అరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



**నల్లబెల్లి, సెప్టెంబరు 09(జనంసాక్షి):** నల్లబెల్లి మండలంలోని అర్శనపల్లి క్లస్టర్ పరిధిలోని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ముచ్చింపుల, శనిగరం, రంగాపురం, రామతీర్థం, అర్శనపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. లేనియెడల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. ముఖ్యంగా రైతు భరోసా,పీఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు రైతు వేదిక వద్దకు గాని, దగ్గరలోని మీ-సేవ/ సిఎస్ సి కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. రైతులు తమకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని, ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలను పొందాలని అతను కోరారు.

# టేకుమట్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ సంకీర్త్



**టేకుమట్ల సెప్టెంబర్ 09 జనంసాక్షి** ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్ సూచించారు. బుధవారం టేకుమట్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ నిర్వాహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి ,కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరించేలా పోలీసులు పని చేయాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో అధికారులు ,సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఎస్సై జి అమూల్య, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్చిపోయిన డబ్బులను తిరిగి అందించిన సుభాష్



**లక్ష్మణ చందా, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)** నిజాయితీకి నిదర్శనంగా ఓ వ్యక్తి స్థానిక మండలంలోని గ్రామీణ బ్యాంకులో మర్చిపోయిన డబ్బులు 24 వేల రూపాయలను గుర్తించిన లక్ష్మణ చందా మాజీ ఉపసర్పంచ్ సుభాష్ వాటిని సదరు వ్యక్తికి తిరిగి అందజేశారు. తనకు దొరికిన డబ్బులను సొంతం చేసుకోకుండా, వాటి యజమానిని గుర్తించి అప్పగించడం ద్వారా సుభాష్ తన నిజాయితీని చాటుకున్నారు. ఆ బ్యాంకు మేనేజర్ మరియు స్థానికులు ఈ సందర్భంగా పలువురు సుభాష్ ను అభినందించారు.

# పత్తి పంటలో అక్రమంగా గంజాయి సాగు చేసిన నిందితుడు అరెస్ట్

### రూ.12.50 లక్షల విలువచేసే125 గంజాయి మొక్కలు స్వాధీనం

**నెరడిగొండ సెప్టెంబర్9(జనంసాక్షి):**అక్రమంగా గంజాయి సాగు చేసిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు తోపాటుమాదకద్రవ్యాల అక్రమ సాగుపై కఠిన చర్యలు తప్పవని ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్ పేర్కొన్నారు.బుధవారం రోజున మండలంలోని బోరిగాం గ్రామ శివారులోని అటవీ వ్యవసాయ భూమిలో పత్తి పంట మధ్యలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని నెరడిగొండ పోలీసులు అరెస్ట్ చేసి 125 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల విలువ సుమారు రూ.12.50 లక్షలు ఉంటుందని ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు.మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బోరిగాం గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించగా,పోలీసులను గమనించిన ఒక వ్యక్తి అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో అతడిని ఆడే కపిల్ (33) బోరిగాం గ్రామంగా గుర్తించారు.స్థలాన్ని పరిశీలించగా పత్తి పంట మధ్యలో గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నట్లు గుర్తించారు.మొత్తం 125 గంజాయి మొక్కలు ఉండగా,అవి సుమారు 4 నుంచి 5 అడుగుల ఎత్తు పెరిగి ఉండడంతో, గంజాయి మొక్కలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితుడు ఆర్ఓఎఫ్ఆర్ లోని 3.7 ఎకరాల భూమిలో పత్తి పంట మధ్యలో గంజాయిని అంతర పంటగా రహస్యంగా సాగు చేస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం కుటుంబ జీవనానికి సరిపోకపోవడంతో, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి సాగు చేసినట్లు వెల్లడించినట్లు తెలిపారు.ఈ భూమి నిందితుడి భార్య ఆడే బిందు పేరుతో ఉన్నట్లు విచారణలో తేలింది.తన భర్త గంజాయి సాగు చేస్తున్న విషయం ఆమెకు తెలియదని నిందితుడు తెలిపినట్లు



పోలీసులు పేర్కొన్నారు.స్వాధీనం చేసుకున్న 125 గంజాయి మొక్కలను సీజ్ చేశారు. అదేవిధంగా నిందితుడు ఉపయోగించిన ద్విచక్ర వాహనం ను కూడా స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్, మాట్లాడుతూ "గంజాయి సాగు, రవాణా,విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు.మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ తాజా వివరాలు రాజకీయ పార్టీలకు వెల్లడించాలి

### జిల్లా ఎన్నికల అధికారి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 09(జనంసాక్షి).**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026కు సంబంధించిన తాజా వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు వెల్లడించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఎన్నికల అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో 109--ములుగు ఎస్టీ శాసనసభ నియోజకవర్గానికి సంబంధించిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో చేపడుతున్న ప్రతి అంశాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ షెడ్యూల్‌ను అక్టోబర్ 19 నుంచి నవంబర్ 9 వరకు పొడిగించిన నేపథ్యంలో, సవరించిన షెడ్యూల్ ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు .సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు అందిన దావాలు, అభ్యంతరాలకు సంబంధించిన ఫారాలు--9, 10, 11 జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. పోలింగ్ కేంద్రాల వారీగా అందిన దావాలు, అభ్యంతరాలు, ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, వాటి ప్రస్తుత స్థితికి సంబంధించిన వివరాలను సమావేశంలో వెల్లడించారు.నియోజకవర్గ పరిధిలోని 308 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉంటే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీఓ కృష్ణవేణి, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

### తెలంగాణ భాష, యాస, సంస్కృతికి వారధులు విద్యార్థులే

### ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9 ( జనం సాక్షి ):** ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు లెంకలపల్లి మొగిలి ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, సాహిత్య పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, నృత్యం, స్కిట్స్, పద్య పఠనం తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీశారు. తొలుత కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూల మాలలు సమర్పించి అంజలి ఘటించారు. ఈసందర్భంగా విద్యార్థులు తెలంగాణ మాండలికం, భాషా మాధుర్యం, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్య గొప్పతనాన్ని తమ ప్రసంగాలు, పద్యాలు, నృత్యాలు, స్కిట్స్ , క్విజ్ మరియు చిత్రలేఖనాల ద్వారా చక్కగా ప్రదర్శించారు. తెలంగాణ భాష ప్రత్యేకతను, ప్రజల జీవన విధానంతో భాషకు ఉన్న అనుబంధాన్ని విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సాహిత్య సంపదను భావితరాలకు పరిచయం చేయడంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మాతృభాష పట్ల ప్రతి విద్యార్థి గౌరవం, అభిమానం పెంపొందించుకోవాలని సూచించారు.తెలంగాణ భాషా




దినోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో తెలుగు భాషపై ఆసక్తి, సాహిత్య అభిరుచి, సృజనాత్మకత, వేదికపై మాట్లాడే నైపుణ్యం పెంపొందుతాయని జయ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ. ఉదయ్ కుమార్, జి. సుందర్ కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, బి. రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంసా రామకృష్ణ ,జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం



**దస్తురాబాద్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)::**కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని మండల విద్యాధికారి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో తెలుగు భాషపై ఆసక్తి, అభిమానం పెంపొందించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల చేత వ్యాకరణ సంబంధిత భాషా, క్రీడలు, ఉపన్యాసాలు, తెలంగాణ మాండలికానికి సంబంధించిన పాటలు నిర్వహించడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ భాషా, యాస, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారని ఆయన అన్నారు. అనంతరం కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని, కాళోజి సాహిత్య సేవలను విద్యార్థులకు వివరించారు. అలాగే తెలుగు పండితులను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జొన్నల రవీందర్, శ్రీనివాస్, సురేష్, వెంకటనరసింహ రావ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి



**శ్రీరాంపూర్ సెప్టెంబర్ 09(జనంసాక్షి):** ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జిఎం కార్యలయంలో ఘనంగా నిర్వహించారు.ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్,ఏరియా పర్యటనలో ఉన్న జీఎం ఎక్స్ప్లోరేషన్ పంకజ్ కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనకు సరళమైన భాషలో తెలంగాణ ప్రజానీకంలో చైతన్యం రగిల్చేలా తన రచనలతో జీవితాంతం కృషిచేసిన మహనీయులు కాళోజి అని కొనియాడారు. ఒక స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక చైతన్య వేత్త,ప్రజల కష్టాలను తన కష్టంగా భావించిన ప్రజాకవి అని స్పష్టంచేశారు.కాళోజీ నారాయణ రావు సేవలకు గుర్తింపుగా దేశ రెండవ అత్యున్నత పౌర పురష్కారం అయిన పద్మవిభూషణ్ తో భారతప్రభుత్వం ఆయనను సత్కరించింది అన్నారు.ఆయన జయంతి సందర్భంగా ఆ మహానీయుని తలచుకోవటం అదృష్టంగా భావిస్తూ నివాళు అర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్,ఏరియా ఇంజనీర్ సురేష్,ఏజీఎం శ్రీధర్,డీజీఎం అనిల్ కుమార్, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి,ఏరియా పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏరియా సర్వేయర్ నర్సింగరావు,పిట్ సెక్రటరీ సందీప్, సీఎంఓఏఐ ప్రతినిధి పద్మ,ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**కాసిపేట సెప్టెంబర్ 9 ( జనం సాక్షి )** కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో షేక్ సప్దార్ అలీ, పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు గారు తెలంగాణ భాషకు సంస్కృతికి చేసిన సేవలను, మరియు కవితల ద్వారా సమాజంలో తెచ్చిన చైతన్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, జూనియర్ అసిస్టెంట్ రాజమణి, పంచాయతీ కార్యదర్శులు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను జయప్రదం చేయండి

## సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్



**బచ్చన్నపేట సెప్టెంబర్ 9 ( జనం సాక్షి):** సెప్టెంబర్ 10 నుండి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో రావుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆనాడు దొరల భూస్వాముల దోపిడికి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పెద్ద ఎత్తున ప్రజలు రైతులు నిజాం రాచరిక అరాచక పాలనకు దొరల భూస్వాముల పెత్తందారుల ఆగడాలకు వ్యతిరేకంగా సాగించిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. ఈ చారిత్రక పోరాటాన్ని నేటి బిజెపి ప్రభుత్వం తెలంగాణలో హిందూ ముస్లింల ఘర్షణగా వక్రీకరిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మహత్తరమైన పోరాట చరిత్రను ప్రజలకు వాస్తవ రూపంలో తెలియ చేయడమే సాయుధ పోరాట ఉత్సవ లక్ష్య మనీ తెలిపారు. ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాల కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు, పర్వతం నరసింహులు, ఇంజ ఎల్లయ్య, మన్నె లక్ష్మి కల్పన, శాఖ కార్యదర్శి ఉప్పల గాలయ్య,చొక్కా సులోచన, యాదగిరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్యం,రవాణాను కల్పించడమే లక్ష్యం

- సీఎస్ఆర్ నిధులతో రూ.1 కోటితో నాలుగు అంబులెన్సులు ప్రారంభం.
- గూడూరు మండలానికి రూ. 20కోట్ల సీఎస్ఆర్ నిధులు తీసుకొచ్చ.
- జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్.






**గూడూరు,సెప్టెంబర్ 09(జనంసాక్షి):**గ్రామీణ,గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను,మెరుగైన వైద్య రవాణా సౌకర్యాన్ని అందించెందుకు ఈ అంబులెన్స్ ను ఎంతగానో ఉపయోగపడతాయని జాతీయ ఎస్టి కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ పేర్కొన్నారు.సీఎస్ఆర్ లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం బుధవారం గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్సీఎస్టి)జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మహబూబాబాద్ జిల్లాకు రూ.1కోటి నిధులు కేటాయించి నాలుగు అంబులెన్సులను వారు ప్రారంభించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాటోత్ హుస్సేన్ నాయక్ హాజరై మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాలు,ఆరోగ్య కేంద్రాలు,ఆసుపత్రుల మధ్య అత్యవసర రోగుల రవాణాకు ఇవి ఎంతగానో ఉపయోగపడతయాని, గ్రామీణ,గిరిజన ప్రాంతాల ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండటం ద్వారా వైద్య చికిత్సలో ఆలస్యాన్ని తగ్గించి, రోగులను సకాలంలో సరైన వైద్య కేంద్రాలకు తరలించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా అత్యవసర వైద్య రవాణా సౌకర్యాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, అంబులెన్స్ సేవలను ప్రజల ప్రయోజనాలకు సమర్థవంతంగా వినియోగించాలని ఆయన పేర్కొన్నారు. ఈ నాలుగు అంబులెన్సులు అత్యవసర వైద్య రవాణా, రోగుల రిఫరల్, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల ప్రాప్తి,మారుమూల ప్రాంతాల నుంచి మెరుగైన వైద్య సదుపాయాలు ఉన్న ఆసుపత్రులకు రోగుల తరలింపులో కీలకంగా ఉపయోగపడనున్నాయని, రూ.1 కోటి సీఎస్ఆర్ పెట్టుబడితో నాలుగు అంబులెన్సులను అందుబాటులోకి తీసుకురావడం మహబూబాబాద్ జిల్లాలో వైద్య సహాయక మౌలిక వసతుల బలోపేతానికి ఒక మార్గదర్శకమని ,గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు సకాలంలో, నమ్మకమైన అత్యవసర రవాణా సేవలు అందించేందుకు ఎంతోగానో ఉపయోగపడతాయని అన్నారు.సామాజిక సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు అవసరమైన మౌలిక సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టుకు ఓఎన్జిసి సంస్థ సిఎస్ఆర్ నిధులు సమకూర్చగా సాత్విక్ రూరల్ అండ్ యూత్ ఇంటిగ్రేటెడ్ అసోసియేషన్ సంస్థ అమలు చేసిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ భూక్యా రవి రాథోడ్,సూపర్డెంట్ డాక్టర్ వీరన్న,తహసీల్దార్ నాగ భవాని,ఎం.శ్రీనివాస్(డిజీ ఎం)హెచ్ఆర్ (ఓఎన్జీసీ),కెవికె రాజు(ఏఎస్ఎం)ఓఎన్జీసీ, సీహెచ్ రమేష్ సాత్విక్ రూరల్ అండ్ యూత్ ఇంటిగ్రేటెడ్ అసోసియేషన్,బీజేపీ రాష్ట్ర నాయకులు లింగాల సుధీర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, మేరెడ్డి సురేందర్, చెవిటి ఐలయ్య, గుగులోత్ రాంబాబు నాయక్,పడాల నాగరాజు, సర్పంచులు గుండెల వీరన్న,కమల,ఉపసర్పంచ్ సాయికుమార్, ముత్యం సురేష్, అనిల్, మోతిలాల్ నాయక్,కోరే అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలు కలిగిన ఆహారం ఆరోగ్యానికి మేలు డివైసీఎంఓ డా. మధుకుమార్




**రామకృష్ణాపూర్, సెప్టెంబర్09(జనంసాక్షి):** మానవ జీవన విధానానికి సమతుల్యమైన పోషక విలువలు కలిగిన ఆహారం ఎంతో మేలు చేస్తుందని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డా. మధుకుమార్ అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన పోషక ఆహారం, ఆరోగ్య పరిరక్షణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మధుమేహ రోగులు ఆహార నియమాలను పాటిస్తూ చక్కెర, అధిక కార్బోహైడ్రేట్లు కలిగిన ఆహార పదార్థాలను నియంత్రించాలని సూచించారు. అలాగే కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రోగులు వైద్యులు, డైటిషియన్లు సూచించిన మేరకు ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి మనిషికి శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండటం ముఖ్యమైన విషయమని, నిత్యం వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, కూల్ డ్రింక్స్, చక్కర పదార్థాలను నివారించకపోతే మధుమేహం, ఉబకాయం, రక్తపోటు, ఇతర అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ మదార్ సాహెబ్, మ్యాట్రిన్ విజయలక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పారామెడికల్ సిబ్బంది, పలు యూనియన్ నాయకులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉచిత యూనిఫామ్స్ పంపిణీ



**తాండూర్, సెప్టెంబర్ 09(జనం సాక్షి )** నీలాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా యూనిఫారాలను పంపిణీ చేశారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి నీలాయపల్లి గ్రామ సర్పంచ్ పోలవేణి తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫారాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పోలవేణి తిరుపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే యూనిఫారాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని, దీనివల్ల పిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యురాలు భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయురాలు మౌనిక, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

## కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసిన మున్సిపల్ కమిషనర్




**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు 112వ జయంతిని పురస్కరించుకుని స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం కాళోజీ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ బి రాధా కృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా కాళోజీ సేవలను, సాహిత్య ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. ఈ ఆయన మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు కేవలం కవి మాత్రమే కాదని,తెలంగాణ ప్రజల ఆవేదనకు,ఆకాంక్షలకు,పోరాటస్ఫూర్తికి ప్రతిరూపమని పేర్కొన్నారు. అన్యాయాలు, సామాజిక అసమానతలు, దోపిడీపై తన కలాన్ని అస్త్రంగా మలిచి ప్రజల్లో చైతన్యం నింపారని తెలిపారు.ఆయన రచనలు ప్రజల గుండె చప్పుడుగా మారాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య,కో ఆప్షన్ సభ్యులు గన్ను నర్సింహు లు, మాషుక్, మేనేజర్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ చుక్క లింగయ్య, సీనియర్ అకౌంటెంట్ నితిన్, జూనియర్ అసిస్టెంట్ లు బి శ్రీనివాస్, గట్టు మంజుల,ఏ సుమలత, సందీప్, మధు,లత,వార్డ్ ఆఫీసర్ బేతయ్య మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఇంటిమేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి

## కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్




**మల్హర్, సెప్టెంబర్ 09( జనం సాక్షి)** వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించదలచిన నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా ఇన్టిమేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. గణేష్ మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, ప్రతిష్ఠాపన తేదీ, నిమజ్జనం తదితర వివరాలను దరఖాస్తులో నమోదు చేయాలి. కార్యక్రమ నిర్వాహకుల పూర్తి వివరాలు మరియు సంప్రదింపు మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అందించాలి అని తెలిపారు. పోలీస్ శాఖ సూచించే శాంతిభద్రతలు, ట్రాఫిక్ మరియు ఇతర నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. గణేష్ ఉత్సవ నిర్వాహకులు నిర్ణీత సమయంలో ఇన్టిమేషన్ దరఖాస్తు సమర్పించుకోవలసిందిగా తెలియజేయడమైనది అని కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్ పేర్కొన్నారు.

# ప్రకృతికి చిల్లు.. కాసుల జల్లు: ఖానాపూర్ లో విచ్చలవిడిగా అక్రమ మొరం దందా

**ఖానాపూర్ సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**నియోజకవర్గ కేంద్రం పరిసర గ్రామ శివారులలో అక్రమ మొరం తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రకృతి సహజ సిద్ధంగా లభించే మొరాన్ని అక్రమంగా తోడేస్తూ కొంతమంది వ్యాపారులు కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. పంట పొలాలు, సొంత భూములు, గుట్టలు అనే తేడా లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతుండటంతో ఆ ప్రాంతాలన్నీ భారీ గోతులమయంగా మారుతున్నాయి. అధికారుల ఉదాసీనత.. సామాన్యుడిపై భారం:గతంలో ట్రాక్టర్ మొరం ట్రిప్పు రూ. 350 ఉండగా, ప్రస్తుతం రూ.1200 లకు పెంచి విక్రయిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని ప్రచారం చేసుకుంటూ వ్యాపారులు సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. అక్రమ తవ్వకాలపై సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించినా "మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు" అని చేతులు దులుపుకుంటున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమాచారంతోనే తవ్వకాలు ఆపుతూ, మళ్లీ మొదలుపెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజాప్రతినిధుల పరిశీలన ఉన్నా ఆగని తవ్వకాలు:గతంలో స్వయంగా స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఈ ప్రకృతి విధ్వంసాన్ని స్వయంగా పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులను సైతం విచారణ చేయాలని ఆదేశించారు. పర్యవసానంగా విజిలెన్స్, మైనింగ్ అధికారులు అక్రమ తవ్వకాల ప్రాంతాలను పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదికలు



సమర్పిస్తామని చెప్పినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. నివేదికలు సిద్ధమవుతున్నా తవ్వకాలు మాత్రం నిరంతరాయంగా సాగుతుండటంపై ప్రకృతి ప్రేమికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి సహకరిస్తున్న అధికారులపై, మొరం అక్రమార్కులపై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మొరం తవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదుతహసిల్దార్ సుజాత మొరం తవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. అక్రమంగా మొరం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

# ప్రజాకవి కాళోజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

## జిల్లాలో ఘనంగా జయంతి వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి, (జనంసాక్షి):**ప్రజాకవి కాళోజీ నారాయణరావు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని ప్రముఖులు పేర్కొన్నారు. కాళోజీ 112వ జయంతి సందర్భంగా బుధవారం జిల్లాకేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కలెక్టరేట్ లో నివాళులు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ తన కవిత్వంతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని, తెలంగాణ భాష, యాస, సంస్కృతిని సాహిత్యంలో ప్రతిబింబించిన గొప్ప ప్రజాకవి అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.పోలీస్ కార్యాలయంలో నివాళులు.జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాళోజీ రచనలు ప్రజల్లో చైతన్యం, సామాజిక విలువల పెంపుకు కీలక పాత్ర పోషించాయని, 'నా గొడవ' వంటి రచనలు అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని కల్పించాయని



అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. సింగరేణి జీఎం కార్యాలయంలో వేడుకలు.భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఇన్‌చార్జి జీఎం డి. శ్యాంసుందర్ ముఖ్యఅతిథిగా హాజరై కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రజల పక్షాన నిలబడి సామాజిక అన్యాయాలపై గళం వినిపించిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రాజేశ్వర్, కార్మిక సంఘాల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# "నో--గో--టెల్ పాటించండి.. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి కార్యదర్శి కందుకూరి.పూజ

**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**వరంగల్, మొగిలిచెర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కందుకూరి పూజ విద్యార్థులకు "మాదకద్రవ్యాల అవగాహన -- ఆరోగ్యం, అనారోగ్యం" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ, "గంజాయి లేని సమాజాన్ని సిద్ధం చేయాలని గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి, న్యాయ సేవాధికార సంస్థలు విస్తృతంగా సదస్సులు నిర్వహించి, యువతను చైతన్య పరుస్తున్నాయి అని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లయితే సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడటం వల్ల చదువుపై ఆసక్తి తగ్గడం, కుటుంబ సంబంధాల్లో సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, సామాజికంగా అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు.ఎవరైనా డ్రగ్స్ లేదా ఇతర మాదక పదార్థాలను అందించినప్పుడు "నో -- గో -- టెల్" అనే సూత్రాన్ని పాటించాలని సూచించారు.నో -- డ్రగ్స్‌ను స్పష్టంగా తిరస్కరించాలి.గో -- వెంటనే అక్కడి నుంచి దూరంగా వెళ్లిపోవాలి.టెల్ -- జరిగిన విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు వెంటనే తెలియజేయాలి అని వివరించారు.మాదకద్రవ్యాల వినియోగానికి దారితీసే చెడు స్నేహాలు, చెడు అలవాట్లు, ఒత్తిడి, ఆసక్తి కోసం ప్రయోగించడం వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. సోషల్ మీడియా, ఇంటర్నెట్ ద్వారా వచ్చే మాదకద్రవ్యాలకు సంబంధించిన ప్రలోభాలకు కూడా అప్రమత్తంగా




ఉండాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం సరదాగా మొదలయ్యి, క్రమంగా వ్యసనంలా మారి, చివరకు జీవితాన్ని నాశనం చేస్తుంది అని తెలిపారు. మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడుతారు, మత్తుపదార్థాలు లేనిదే తమ దైనందిన చర్యలు కూడా చేయలేకపోయే స్థాయికి దిగజారతారని తెలిపారు.విద్యార్థులు తమ సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలతో స్వేచ్ఛగా పంచుకోవాలని, సమస్యను దాచిపెట్టకుండా సరైన సమయంలో సహాయం కోరాలని సూచించారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు గానీ, సంబంధిత అధికారులకి గానీ, న్యాయ సేవాధికార సంస్థలకు (15100) సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, పరిశుభ్రత, పోషక విలువలు మరియు విద్యార్థులకు సక్రమంగా పంపిణీ జరుగుతున్న తీరును తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భైరి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూర్బాలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9( జనం సాక్షి):** కాళోజీ నారాయణరావు 109వ జయంతి వేడుకలను కస్తూర్బా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి జ్యోతి ప్రజ్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాళోజి గొప్పతనము గురించి వేషధారణ వేసి వివరించారు. అలాగే నాటకప్రదర్శన ద్వారా తెలంగాణ భాష గొప్పతనాన్ని, కాళోజి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తెలియజేశారు. అంజలి, కావ్య అనే విద్యార్థినిలు కాళోజీ వేషధారణ వేసి పలువురిని ఆకట్టుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినిలకు ప్రశంసాపూర్వకమైన పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయినీలు తేజస్విని, షాహీన, రజిని, పల్లవి, రాజ్యలక్ష్మి, కమలమ్మ, ఉమ, మౌనిక, కవిత, సుజాత, అనిత, భార్గవి, రజిత, పాల్గొన్నారు.

# తాడిచెర్ల కళాశాలలో కాళోజి జయంతి వేడుకలు



**మల్హర్, సెప్టెంబర్ 09(జనంసాక్షి)**మండల కేంద్రంలోని గల ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడిచెర్లలో బుధవారం నాడు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ విజయాదేవి ఉపన్యాసకులు, మరియు విద్యార్థులు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రజా కవి కాళోజి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ భాష, యాస కొరకు తను రాసినటువంటి రచనలను నిజాం నవాబుల దమన నీతిని, అన్యాయాన్ని నిరసిస్తూ రాసిన రచనల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు,కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళోజీ సేవలు చిరస్మరణీయం

## తహసిల్దార్ ముప్పు కృష్ణ



**నల్లబెల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** ప్రజా కవి కాళోజీ నారాయణరావు ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని తహసిల్దార్ ముప్పుకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులు, సమస్యలు, సామాజిక అంశాలను తన రచనలు, కవితల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజల్లో చైతన్యం, సామాజిక స్పృహ పెంపొందించడంలో కాళోజి రచనలు విశిష్ట పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాళోజి సాహిత్య సేవలు, ప్రజా ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు మాద సంపత్, ఎం. కృష్ణస్వామితో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**స్టేషన్ ఘన్ పూర్,సెప్టెంబర్ 09 (జనంసాక్షి ):** విద్యార్థుల స్కాలర్‌షిప్ బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ అన్నారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఘనపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా 10,500 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశా రు. స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్ రాకపోవ డంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, ఫీజు కట్టలేక చదువు మధ్యలో ఆపాల్సిన పరిస్థితివచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల దగ్గర నుండి ఫీజులను వసూలు చేసే ఒత్తిడి చేస్తున్నాయని దీనివల్ల పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయని ఆరోపించారు. ప్రభుత్వ కళాశాలలు, హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలని, గురుకులాలు, విద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనం,మౌలిక సదుపాయాలు అందించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల భర్తీ చేయాలని, విద్యారం గానికి తగిన బడ్జెట్ కేటాయింపులు చేసి, రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సందీప్, మండల అధ్యక్ష, కార్య దర్శి అంజి, సాయి తేజ మండల నాయకులు అనిల్, అవినాష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :**ఈ నెల 13వ తేదీ ఆదివారం జరగనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నావల్ అకాడమీ ఎగ్జామినేషన్ 2, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ -2 పరీక్ష నిర్వహణకు పరీక్షా కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. బుధవారం హనుమకొండ వడ్డేపల్లి లోని పింగిళి ప్రభుత్వ బాలికల డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కళాశాలకు చేరుకున్న కలెక్టర్‌కు కళాశాల సిబ్బంది ఘన స్వాగతం పలకగా, ఎన్‌సీసీ కేడేట్లు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.పరీక్ష నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పరీక్షా గదుల నిర్వహణ, తాగునీరు, విద్యుత్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా కలెక్టరేట్ లోని పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును కలెక్టర్ పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను జిల్లా ఖజానా అధికారి శ్రీనివాస్ కుమార్,



కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్ కలెక్టర్ కు వివరించారు.

**తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్**

పింగిళి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ కళాశాలలోని తరగతులైన పరిశీలించారు. బీసీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. చదువులు పూర్తయిన వెంటనే పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని, సాఫ్ట్వేర్ రంగంలోనూ ఉద్యోగాలు సాధించాలని విద్యార్థినులకు సూచించారు.కళాశాలలో విద్యార్థినుల సంఖ్య, బోధన, బోధనేతర సిబ్బంది వివరాలను, మౌలిక వసతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భాషా దినోత్సవం, కాళోజీ జయంతి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి)** అమ్మ మనసు లెక్క స్వచ్ఛమైనది మన తెలంగాణ భాష అని, ఈ యాస మనాదిలో కాళోజి నారాయణరావు ఎప్పటికీ నిలిచి ఉంటారని, మన భాష పట్ల ఆయనకున్న మమకారాన్ని ఈ నేలపై పుట్టిన ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ, పి అరుణల ఆధ్వర్యంలో కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి తెలంగాణ భాషకు, సాహిత్యానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజీ గురించి, తెలంగాణ భాష, యాసల గురించి విద్యార్థులు చెప్పిన కవితలు, అధ్యాపకులు చేసిన ప్రసంగాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కాళోజి కలం నుంచి జాలువారిన పలు కవితలను విద్యార్థులు వినిపించారు. వాటి అర్థం, పరమార్థాన్ని సభలో ఉన్న వారికి వివరించారు. కాళోజీ తన కాలంలో తెలంగాణ భాషకు తెలంగాణ ప్రజానీకానికి అండగా నిలిచారని అధ్యాపకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ, పి. అరుణ, సహాయ ఆచార్యులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ సన్మానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి)** బెల్లంపల్లి బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ను ఘనంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవాసమితి సభ్యులు బ్రాహ్మణులకు గోశాల, వేద పాఠశాల, గాయత్రి మాత ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. సోమవారం మంచిర్యాల కలెక్టర్ సముదాయ భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ మనోజ్ వీలైనంత త్వరలో ఈ విషయాన్ని ఉన్నత అధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బ్రాహ్మణులకు స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. వారికి బెల్లంపల్లి బ్రాహ్మణ సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలుపుతూ వేద పండితుల ద్వారా ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవాసమితి ముఖ్య సలహాదారు కొమ్మెర లక్ష్మణ్, రాంభట్ల హరీష్ శర్మ, అధ్యక్షుడు వివిఎల్ఎస్ శ్రీనివాస్, సభ్యులు జగన్మోహన్ చారి, మనోజ్ పాండే, సత్యనారాయణ పాల్గొన్నారు.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 434వ సారి జనహిత అన్నపూర్ణ శాశ్వత దాత సంగీత్ మొబైల్ షో రూం, బెల్లంపల్లి 18వ వార్షికోత్సవం సందర్భంగా సంగీత్ మొబైల్ షో రూం యాజమాన్యం సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత సలీమ్ అహ్మద్, కుటుంబ సభ్యులు, సంగీత్ మొబైల్ షో రూం సిబ్బంది, జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి, బోనాల సతీష్, చిలుముల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాష దినోత్సవం



బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి) బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట బాలుర పాఠశాల, కళాశాలలో బుధవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ వుటూరి సంతోష్ కుమార్ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలుగుతోపాటు ఉర్దూ, మరాఠీ, హిందీ భాషల్లో రచనలు చేశారని, అందులో నా గొడవ, పార్లమెంట్ సాక్షిగా, నా భారతీయ యాత్ర వంటి రచనలు ప్రాచుర్యం పొందయని అన్నారు. ఆ రచనలకి గాను భారత ప్రభుత్వము నుండి పద్మ విభూషణ్ అవార్డు పొందారన్నారు. అనంతరం తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే తయారు చేయబడిన తెలుగు ప్రదర్శన మేళాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు జి దివ్య, జి శైలజ, సిహెచ్ రాజశేఖర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సిఐని సన్మానించిన గౌడ సంఘం నాయకులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి బదిలీపై నూతనంగా వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ సిఐ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ స్టేషన్ హౌస్ లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా జిల్లాకు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో గౌడ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని, కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, పెరుమాండ్ల నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న సహచర సిబ్బంది

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

**బయ్యారం సెప్టెంబర్ 9( జనంసాక్షి)**తన కలం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుక వచ్చిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి నీ పురస్కరించుకొని మండలంలోని పలు విద్యాలయాల్లో బుదవారం తెలుగు భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాళోజీ గురించి వక్తలు మాట్లాడుతూ తెలుగు భాష మన నిత్యజీవితంలో ఊపిరిలా కలిసిపోయిందని, తల్లిభాషను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ యాస, భాష, సంస్కృతి, జీవన విధానాలకు కాళోజీ తన సాహిత్యం ద్వారా ప్రపంచానికి తెలియజేసారని అన్నారు. కాళోజీ ఒక ప్రజాస్వామిక గొంతుక, ధిక్కారపు స్వరమని, హక్కుల ధ్వని, స్వేచ్ఛా నినాదమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని పేర్కొన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిటి, ఆర్ ఐ లు ఉపేందర్,సందీప్ సిబ్బంది పాల్గొన్నారు.స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ ఎం ధనుంజయ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు భాషా



ఉపాధ్యాయులు కొలిపాక శ్రీనివాస రావు ను సహచర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ,రామేశ్వర్‌రావు, గలిగె దస్తగిరి, బి. రవీందర్ నాయక్,భూర్ణ సుధాకర్, బి. లక్ష్మయ్య, పి. అరుణశోభ కుమారి, ఆర్. వెంకటేశ్వర్లు,శ్రీనివాసరావు, బి. హాథీరామ్, కె. సునీత, కళావతి, సర్వేష్, నజీమా తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజమణి,అధ్యాపకులు కుమారస్వామి, గిరి,స్నేహ,సరిత,సదాశివుడు, బాబూలాల్ రాజు మనోజ్ కుమార్ వెంకటలక్ష్మి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వెంక ట్రాం పురం ఉన్నతపాఠశాలలో హెచ్ ఎం వట్టం లింగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

# తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజీ నారాయణరావు

## క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ జి. సంధ్యారాణి రాజా రమేష్, కమిషనర్ మురళీకృష్ణ

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్09(జనంసాక్షి):** తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు, తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు అని క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గొడిసెల సంధ్యారాణి-రాజా రమేష్, కమిషనర్ మురళీకృష్ణ అన్నారు.బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమానికి ప్రతిధ్వనిగా నిలిచిన కాళోజీ నారాయణరావు ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించారని తెలిపారు.కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహించడం సంతోషకరమని అన్నారు. విద్యార్థి దశలోనే నిజాం పాలనను ఎదిరించి, తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని గుర్తుచేశారు. తన



రచనల ద్వారా ప్రజలను చైతన్యపరిచి సమాజానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు.కాళోజీ నారాయణరావు బహుభాషా కోవిదుడిగా, కవిగా, రచయితగా విశిష్ట సేవలు అందించారని అన్నారు. తెలుగుతో పాటు వివిధ భాషల్లో మానవ హక్కులు, కుల వివక్ష లేని సమాజం కోసం రచనలు చేశారని పేర్కొన్నారు.మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)** :ఈ నెల 13వ తేదీ ఆదివారం జరగనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నావల్ అకాడమీ ఎగ్జామినేషన్ 2, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ -2 పరీక్ష నిర్వహణకు పరీక్షా కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. బుధవారం హనుమకొండ వడ్డేపల్లి లోని పింగిళి ప్రభుత్వ బాలికల డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కళాశాలకు చేరుకున్న కలెక్టర్‌కు కళాశాల సిబ్బంది ఘన స్వాగతం పలకగా, ఎన్‌సీసీ కేడేట్లు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.పరీక్ష నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పరీక్షా గదుల నిర్వహణ, తాగునీరు, విద్యుత్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా కలెక్టరేట్ లోని పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును కలెక్టర్ పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను జిల్లా ఖజానా అధికారి శ్రీనివాస్ కుమార్,



కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్ కలెక్టర్ కు వివరించారు. తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ పింగిళి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ కళాశాలలోని తరగతులైన పరిశీలించారు. బీసీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. చదువులు పూర్తయిన వెంటనే పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని, సాఫ్ట్వేర్ రంగంలోనూ ఉద్యోగాలు సాధించాలని విద్యార్థినులకు సూచించారు.కళాశాలలో విద్యార్థినుల సంఖ్య, బోధన, బోధనేతర సిబ్బంది వివరాలను, మౌలిక వసతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారులకు డప్పుల వితరణ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)**:జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో కీర్తిశేషులు ఒద్దుల లక్ష్మి, పెద్దరాజిరెడ్డిల జ్ఞాపకార్థం డప్పు కళాకారులకు డప్పుల వితరణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో డప్పు కళాకారులకు మొత్తం 12 డప్పులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో డప్పు కళాకారులు తమ కళను నమ్ముకుని సంప్రదాయాలను కాపాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక



పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి, వార్డ్ మెంబర్ జన్ను శరత్, మామిడాల విజయ్, డప్పు కళాకారులు మొగిలి, సది, పోసాలు, ఐలయ్య, బండారి సారయ్య, సమ్మయ్య, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం, వీవీప్యాట్ గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)**:జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం, వీవీప్యాట్ గోదామును తనిఖీ చేశారు. గోదాములో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీప్యాట్ యంత్రాల భద్రతను పరిశీలించారు.గోదాములో భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, అగ్నిమాపక పరికరాలు, డబుల్ లాక్ సిస్టమ్ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. యంత్రాల నిర్వహణ రికార్డులు, స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికత కోసం ఈవిఎం, వీవీప్యాట్ ల భద్రత అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయనున్నామని తెలిపారు. గోదామును నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకాలు చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేశారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగం డీటీ అబ్బాస్, నవీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి 327 యూనియన్ డివిజన్ అధ్యక్షుడిగా వాసం శ్రీధర్

**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 09 (జనం సాక్షి)** :విద్యుత్ ఉద్యోగుల సంఘం, ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ డివిజన్ అధ్యక్షుడిగా స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రం లోని లైన్మెన్ వాసం శ్రీధర్ ఎంపికయ్యారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఓ సమావేశ వేదిక పై ఐఎన్ టి యు సి 327 యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, రాష్ట్ర సీని యర్ వర్కింగ్




ప్రెసిడెంట్ నీలం ఐలేష్ పర్య వేక్షణలోనిర్వహించిన యూనియన్ ఎన్నికల్లోవిద్యుత్ ఉద్యోగుల సంఘం, ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ డివిజన్ అధ్యక్షుడిగా వాసం శ్రీధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన డివిజన్ అధ్యక్షుడు వాసం శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగు ల,కార్మికుల సమస్యల పరిష్కారానికై నిరంత రం కృషి చేస్తా అని అన్నారు. తన ఎన్నికకు సహకరించి, తనకీ అవకాశం కల్పించిన ఐఎన్ టి యు సి 327 యూనియ న్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్, రాష్ట్ర,ఎన్పీడీసీఎల్ కంపెనీఅధ్యక్షుడు పి మహేందర్,కార్యదర్శి కె శ్రీనివాస్,రాష్ట్ర,జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఉత్తమ సర్పంచ్ తిరుపతమ్మను సన్మానించిన ఎమ్మార్పీఎస్



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 09 (జనం సాక్షి)** :గత నెల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలలోని చిన్న పెండ్యాల గ్రామ సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ ఉత్తమ సర్పంచ్‌గా ప్రశంసపత్రం అందుకోవడం జరిగింది.ఉత్తమ సర్పంచ్ తిరుపతమ్మ ను బుధవారం రోజున ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి గాదె శ్రీధర్ మాదిగ, జిల్లా నాయకులు సంజన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ మాదిగ, చిల్పూర్ మండల ఇంచార్జ్ చాడ ఏలియా మాదిగ, జిల్లా నాయ కులు మంద శ్రీనివాస్,ఆరూరి శ్రీనివాస్ మాది గ,మండలనాయకుడు జిల్లెపల్లి స్వామిమాది గ,మేడ స్వామి,కలకుల రాజశేఖర్,మండలం లోని అన్ని గ్రామాల ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పందనను పరామర్శించిన పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** అమెరికాలోని చికాగో నగరంలో మే 31న జరిగిన ఘోర ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లి చికిత్స అనంతరం కోలుకున్న మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన లగిశెట్టి స్పందన తన సొంత ఇంటికి చేరుకున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం సభ్యులు ఆమెను పరామర్శించారు. చికాగోలోని మెట్రో స్టేషన్ పైభాగం నుంచి కిందపడటంతో స్పందన తీవ్రంగా గాయపడింది. పరిస్థితి విషమంగా మారి కోమాలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. స్పందన తల్లిదండ్రులు లగిశెట్టి శ్రీనివాస్, సునీత దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. వారి ఆవేదన ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసింది.కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యతను పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం స్వీకరించింది.రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం అధ్యక్షులు దుండె మల్లేశం, రామగుండం కార్పొరేషన్ పెరుక సంఘం అధ్యక్షులు పోతరాజుల అంజయ్య ఆధ్వర్యంలో సంఘ నాయకులు స్పందన కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 1,51,200 అందజేసి కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి తోడుగా నిలిచిన పెరుక సంఘం సేవలను పలువురు అభినందించారు.తాజాగా స్పందన చికిత్స అనంతరం కోలుకుని ఇంటికి చేరుకున్న స్పందనను పెరుక సంఘం సభ్యులు మరోసారి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆమె త్వరగా పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ చికాగోలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లిన స్పందన తిరిగి కోలుకుని ఇంటికి చేరుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఆ సమయంలో స్పందన కుటుంబం పడిన బాధను చూసి పెరుక సంఘం తరపున వారికి అండగా నిలిచామని, స్పందన పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మీస రఘు,లెగిసెట్టి చంద్రమౌళి, కందుల సత్యనారాయణ, మీస వికాస్, తిప్పని రాయలింగు, కందుల శంకరయ్య, కందుల పోచం తదితరులు

## మహా ధర్నాను జయప్రదం చేయండి

- గోడపత్రికను ఆవిష్కరిస్తున్న తహసిల్దార్
- జెఎసి సంఘాల పిలుపు



**బయ్యారం సెప్టెంబర్ 9(జనంసాక్షి)** ఉద్యోగులు, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టి.జి. ఈ. జెఏసి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని జెఏసి నాయకులు భద్రు నాయక్, కిరణ్ సింగ్ నాయక్ , రుప్లా నాయక్‌లు కోరారు.బుదవారం చలో హైదరాబాద్ మహా ధర్నా పోస్టర్ స్థానిక తహసిల్దార్ నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను విమర్శించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సి.పి.ఎస్.రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని, పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 6 డిఎలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ నేపద్యంలో హైదారాబాద్ జరిగే మహా ధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు బాలు నాయక్, కిషన్ నాయక్, బావ్ సింగ్, రవీందర్ తదితరులతో పాటు పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై అదనపు విధుల భారం: మానసిక ఒత్తిడిలో టీచర్లు



**కుంటాల, సెప్టెంబర్ 9(జనం సాక్షి ):**రాష్ట్రంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు తీవ్రమైన పని భారం, మానసిక ఒత్తిడితో సతమతమవుతున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లల సంరక్షణ, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం వంటి ప్రాథమిక విధులతో పాటు ప్రభుత్వాలు అప్పగిస్తున్న అదనపు బాధ్యతలు వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా గత ఆరు నెలలుగా వీరిని బూత్ స్థాయి అధికారుల విధులు మరియు ఇతర ప్రభుత్వ సర్వేలలో నిమగ్నం చేయడం వల్ల క్షేత్రస్థాయిలో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారు.ఉదయం వేళల్లో కేంద్రాలను నిర్వహించి, ఆపై మధ్యాహ్నం నుండి ఓటర్ల జాబితా సవరణలు, కులగణన వంటి వివిధ రకాల సర్వేల కోసం ఇళ్ల వెంట తిరగాల్సి వస్తోందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు 'పోషణ్ ట్రాకర్' వంటి ఆన్‌లైన్ యాప్‌లలో ప్రతిరోజూ వివరాలను నమోదు చేయాల్సి రావడం, నెట్‌వర్క్ సమస్యల వల్ల అర్ధరాత్రి వరకు మేల్కొనాల్సి రావడం వల్ల నిద్రలేమి, బీపీ వంటి అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు.సర్వేల హడావుడి వల్ల కేంద్రాలకు వచ్చే చిన్నారులకు సరైన సమయం కేటాయించలేకపోతున్నామని, వారికి ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడంలో న్యాయం చేయలేకపోతున్నామని టీచర్లు మానసికంగా కుంగిపోతున్నారు. తమను కేవలం అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకే పరిమితం చేయాలని, అదనపు సర్వేల భారం నుండి విముక్తి కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

## ఆన్ లైన్‌లో "గణేష్ మండపాల" నమోదు తప్పనిసరి

### వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు



**వెంకటాపూర్(రామప్ప ),సెప్టెంబర్9(జనం సాక్షి ):-** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వెంకటాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అధికారిక పోర్టల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండపాల వివరాలు ముందుగా తెలిస్తే ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ, తగిన భద్రతా ఏర్పాట్లు చేసేందుకు వీలుగా ఉంటుందన్నారు. కావున మండలంలోని గణేష్ మండప నిర్వాహకులు పోలీస్ పోర్టల్.టిఎస్‌పోలీస్.గోవ్.ఇన్/ఇండెక్స్.హెచ్‌టిఎమ్మెల్ రిజిస్ట్రేషన్ చేసి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9885885760 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ప్రజాకవి కాళోజీ జీవితం ఆదర్శనీయం

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :**ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కలం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, చైతన్య స్ఫూర్తిని కలిగించిన కాళోజీ జీవితం ఆదర్శనీయమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.బుధవారం కాళోజీ జయంతిని పురస్కరించుకుని హనుమకొండనక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అంపశయ్య నవీన్, తదితర ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ. తెలంగాణ భాషా దినోత్సవాన్ని కాళోజీ జయంతి సందర్భంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, కాళోజీ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి, కోశాధికారి పందిళ్ల అశోక్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాస రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు, పలువురు కవులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

**కాళోజీ కళాక్షేత్రంలో..**

ప్రజాకవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో కాళోజీ నారాయణ రావు విగ్రహానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుడా సిపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ దర్ని మధుకర్



**నస్పూర్(జనంసాక్షి):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని మేయర్ దర్ని మధుకర్ ప్రారంభించాడు.మేయర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని,వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వైద్యులు స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వైద్యులు అవగాహన కల్పించారు.పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇళ్ల చుట్టూ నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి సుధాకర్ ప్రభుత్వ వైద్యులు,మెడికల్ సిబ్బంది,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఏఎన్ఎం మృతి



**గూడూరు,సెప్టెంబర్09(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనీ అప్పరాజుపల్లి సబ్ సెంటర్ లో రెండవ ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న దారావత్ విజయ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రయివేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

### గణపతి నవరాత్రి ఉత్సవాల

## కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంపీ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :**చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని ఎంపీ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆలయంలోని శ్రీ రుద్రేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎంపీకి వేద ఆశీర్వచనం అందించారు. ఆధ్యాత్మిక, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన వేయిస్తంభాల ఆలయంలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ అవధాని, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన రాష్ట్ర నాయకులు చెప్వాలా ప్రకాష్




ఎల్క్ తుర్తి **సెప్టెంబర్ 9** జనం సాక్షి  మండల కేంద్రంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కోంద్ర శ్రీనును రాష్ట్ర నాయకులు చెప్యల ప్రకాష్‌తో పాటు రాష్ట్ర మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారితో మాట్లాడారు వారు మాట్లాడుతూ స్థానిక సీఐ మంచి విద్యావేత్త నైపుణ్యం కలవాలని వారు మండల కేంద్రం ఎల్కతుర్తికి రావడం మండల ప్రజలు అదృష్టవంతులు అని అన్నారు అదే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడుతున్నారని, వారి కష్టాన్ని గుర్తించి విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని నాయకులు సూచించారు. విద్యార్థులు డ్రగ్స్ గంజాయికి, మద్యానికి దూరంగా ఉంటూ తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సాతూరి రాజమౌళి, ధర్మారం గ్రామ ఉపసర్పంచ్ కొత్తపల్లి కళ్యాణి – వంశీ, కాదాసు రాజేష్ , వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### పేకాట ఆడుతూ పట్టుబడిన ఆరుగురిని

## తాసిల్దారు ఎదుట బైండోవర్ చేసిన ఎస్ఐ పోచంపల్లి సతీష్



**చిట్యాల, సెప్టెంబర్ 9 ( జనం సాక్షి):** మండల పరిధిలోని జూకల్ గ్రామ శివారులో డబ్బులతో పేకాట ఆడుతూ పట్టుబడిన ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేయడంతో పాటు వారిని చిట్యాల తాసిల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల ఆరవ తేదీన సాయంత్రం జూకాల్ శివారులో కొందరు వ్యక్తులు మూడు ముక్కల పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి అకస్మికంగా దాడి చేశారు ఈ దాడిలో సూర శ్రీకాంత్, తోట బిక్షపతి, వెలుగొండ శోభన్, హేమమాద్రి విజయరావు, తారాల జనార్ధన్, కంచర్ల మధు అనే వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడగా వారి వద్ద నుంచి 2,100 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. అనంతరం నిందితులు భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు జూదానికి పాల్పడకుండా ఉండేందుకు వారిని బుధవారం చిట్యాల తాసిల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. నిందతలు మంచి ప్రవర్తనతో ఉంటూ గ్రామంలో శాంతిభద్రతులకు ఇలాంటి భంగం కలిగించమని ఒప్పుకుంటూ తాసిల్దార్ ఎదుట బైండోవర్ బాండ్ సమర్పించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ పేకాట ఆడిన గ్రామాల్లో శాంతి విజ్ఞానం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు పూచికత్త మొత్తాన్ని ప్రభుత్వానికి జప్తు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా గుర్తు చప్పుడు కాకుండా పేకాట, గుడుంబా వంటి అసాంఘిక కార్యక్రమాలు సాగిస్తే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ వివిధ విభాగాలను పరిశీలించారు. క్యాజువాలిటీ, ఎంఆర్ఐ, ల్యాబ్, రిజిస్ట్రేషన్, క్రిటికల్ కేర్ యూనిట్, డయాలసిస్ యూనిట్ల ఏర్పాటును పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో డంప్ యార్డ్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం, డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను తనిఖీ చేసి నాణ్యత పాటించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 140 పడకల సామర్థ్యాన్ని 230 పడకలకు పెంచేందుకు అవసరమైన భవనాలు, వైద్య పరికరాలు, సిబ్బంది తదితర వనరులపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఓపీ రిజిస్ట్రేషన్ కేంద్రం వద్ద రోగులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లలో కూర్చునేలా షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదనంగా మరో ఆర్.ఓ. ప్లాంట్, అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శానిటేషన్ సిబ్బంది హాజరు శాతం తక్కువగా ఉండటంపై సూపర్ వైజర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, 10 రోజుల్లో పరిస్థితిని మెరుగుపరచకపోతే తొలగిస్తామని హెచ్చరించారు. విధులకు హాజరైన రోజులకు మాత్రమే వేతనాలు చెల్లించాలని స్పష్టం చేశారు. అనంతరం సూపరింటెండెంట్ చాంబర్ లో 20 ప్రధాన అంశాలపై వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వసంతకుమారి, సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ దివ్య, ఆర్ఎంఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

### గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఉప సర్పంచుల చెక్ పవర్‌ను రద్దు చేయాలి



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :** తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, బుధవారం హనుమకొండ జిల్లా సర్పంచులు సమీక్ష అయ్యి హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కారం కోరుతూ లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి, పరిపాలనకు సంబంధించిన పలు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఉప సర్పంచులకు ఉన్న చెక్ పవర్‌ను రద్దు చేయాలి. డిమాండ్ చేశారు స్టాంప్ డ్యూటీ, సినరీ/సీనరేజ్ ఛార్జీల ద్వారా గ్రామ పంచాయతీలకు రావాల్సిన ఆదాయాన్ని నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాలకు జమ చేయాలి. అని అన్నారు సర్పంచుల గౌరవ వేతనాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పెంచాలి. కనీసం 20,000 నుంచి 30,000 వరకు గౌరవ వేతనం పెంచాలని కోరారు. హౌస్ నంబర్లు, ఇంటి నిర్మాణ అనుమతులు (హౌస్ పర్మిషన్లు) గతంలో ఉన్న విధంగా గ్రామ పంచాయతీ పరిధిలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఇతర పరిపాలనా, ఆర్థిక సమస్యలను కూడా పరిష్కరించి, గ్రామాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు చల్ల రాకేష్ రెడ్డి, గౌరవాధ్యక్షులు దుగ్గాల రాజేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి మరిజే అనిత, ప్రధాన కార్యదర్శి నకీర్త రాజు, కార్యనిర్వహణ అధ్యక్షులు పెద్దబోయిన రవీందర్ యాదవ్, కార్యనిర్వహణ కార్యదర్శి పోలేపాక శ్రీనివాస్, కార్యదర్శి బొంతా రమేష్, సహాయ కార్యదర్శి కుడ్లా మలహాల్ రావు, ప్రచార కార్యదర్శి మేకమల్లి వెంకటేశ్, జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి సుధాకర్, కోశాధికారి మందపల్లి మెరియా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్





**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 09(జనంసాక్షి).** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన జిల్లాలలో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ అన్నారు. బుధవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలలో పర్యాటక రంగ అభివృద్ధికి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, వివిధ శాఖల సమన్వయంతో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.. యువతలో పర్యాటక రంగంపై ఆసక్తిని పెంపొందించి, జిల్లాలలో పర్యాటక ప్రదేశాల ప్రచారం, అభివృద్ధి కోసం ఆసక్తి కలిగిన యువతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. యువ టూరిజం క్లబ్‌ల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమాలను ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలలో నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 142 పర్యాటక ప్రాంతాలను గుర్తించిన నేపథ్యంలో, ఆయా ప్రాంతాలలో సందర్శకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు వినూత్న ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఫిల్మ్ టూరిజం ద్వారా పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించాలని తెలిపారు. జ్ఞాన భారత్ కార్యక్రమంలో భాగంగా అందుబాటులో ఉన్న పురాతన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని, ఇందు కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, జిల్లాలోని వివిధ ప్రాంతాలు, దేవాలయాలు, మఠాలు, గ్రంథాలయాలు, విద్యాసంస్థలు, ఇతర సంస్థలు, వ్యక్తుల వద్ద అందుబాటులో ఉన్న మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి సమగ్ర జాబితా రూపొందించాలని తెలిపారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌లను డిజిటలైజ్ చేసి, కేంద్రీకృత సేకరణ లోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, సహజ పర్యాటక ప్రదేశాలను సమగ్రంగా అభివృద్ధి చేసి, వాటికి విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా జిల్లాను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, పర్యాటక ప్రాంతాలను ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా టూరిజం నోడల్ ఆఫీసర్ డాక్టర్ ధర్మ నాయక్, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, డిఐఓ వీరేందర్, డిపిఆర్ఓ రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలి

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09(జనంసాక్షి ):** కాళోజి నారాయణరావు 112వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కోళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మాట్ రెవెన్యూ కలెక్టర్ డేవిడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ యాదవ్ తెలంగాణ కాలుష్య నియంత్ర మండలి నోడల్ అధికారి భాస్కర్ మార్కెట్ ఛైర్మెన్ మంగ జడ్పీ సి.ఇవోతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు భాష దిన్సోత్సవం కాళోజి నారయణ రావు 112 జయంతి శు భాకాంక్షలు ఆమహనియుడి చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. కోళోజి నారాయణరావు సేవలు, సమాజం పట్ల ఆయన చూపిన బాధ్యతాభావాన్ని స్మరించుకున్నారు. ప్రజల్లో సామాజిక చైతన్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.



పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కార్యక్రమంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రజలు రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్టించి, వినాయక నిమజ్జన సమయంలో నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు . ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు. పర్యావరణహిత పద్ధతులను పాటించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరిస్తూ పర్యావరణ పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో మట్టి వినాయకులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి హైమద్ జిల్లా రవాణా శాఖ అధికారి జిల్లా బాలల సంరక్షణ శాఖ అధికారి జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఆదర్శ పాఠశాలలో

# డాక్టర్ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**చిట్యాల, సెప్టెంబర్08(జనం సాక్షి ):** మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో బుధవారం తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం సందర్భంగా డాక్టర్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకుల రమేష్ మాట్లాడుతూ కాళోజి నారాయణ రావు గారు తెలంగాణ రాష్ట్రానికి ఒక అద్భుతమైన అభ్యుదయమైన కవి అని ఆయన జీవితాంతం ప్రజలతోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని ఆయన రచనలు యువత మదిలో ఉత్సాహాన్ని ఉద్యమ శక్తిని నింపిందని తెలంగాణ రావడానికి ఆయన ముఖ్య కారకులని అన్నారు తెలంగాణ యాస భాష లలో తెలంగాణ ఉద్యమం మొదటి స్థానంలో నిలిచిందని మనది బడి పలుకుల భాష కాదని పలుకు పలుకుబడుల భాష అని నిజాం పరిపాలనలో రజాకార్లకు భయపడకుండా నా తెలంగాణ ఉద్యమమే నా గొడవ అని ఎదురు తిరిగిన గొప్ప మహనీయుడని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నీలం రవీందర్ఎ,న్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై చర్చకు

# అసెంబ్లీని 15 రోజులు పొడిగించాలి

### బీజేపీ సీనియర్ నేత రావుల రాంనాథ్



**నిర్మల్ టౌన్ , సెప్టెంబర్ 09,(జనంసాక్షి)** కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై అసెంబ్లీ సమావేశాలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ సీనియర్ నాయకుడు రావుల రామనాథ్ ఆరోపించారు. ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా అధికార, ప్రతిపక్ష పార్టీలు కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. 22-ఏ నిషేధిత భూములు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగం, ఉద్యోగాలు, రైతులు, విద్యార్థుల సమస్యలపై సమగ్ర చర్చ జరపాలని డిమాండ్ చేశారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సూచించినట్లు అసెంబ్లీ సమావేశాలను కనీసం 15 రోజులు పొడిగించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, తెలంగాణలోనూ అదే విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చ జరగకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దొడ్డికింది నిరంజన్‌రెడ్డి, ఇర్ల విజయ్, దీక్షిత్‌రెడ్డి, ఉదయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు రూ.18 వేల గౌరవ వేతనం ఇవ్వాలి



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్: 09, (జనంసాక్షి)** ఆశా వర్కర్ల గౌరవ వేతనాన్ని నెలకు రూ.18 వేలకు పెంచడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆశా వర్కర్లు కీలకంగా పనిచేస్తున్నప్పటికీ తగిన గౌరవ వేతనం అందడం లేదన్నారు. 'చలో అసెంబ్లీ--అసెంబ్లీ ముట్టడి'కి వెళ్తున్న ఆశా వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుగుణ, లక్ష్మి, రామలక్ష్మి, భాగ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం ప్రాథమిక పాఠశాలలో

## తెలంగాణ భాషా దినోత్సవం

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్



**గూడూరు,సెప్టెంబర్09(జనంసాక్షి):** తెలంగాణ కోసం తన జీవితాన్ని దారపోసి నా గొడవతో తెలంగాణ గొడవను ప్రపంచానికి తెలియపరచిన మహోన్నతమైన వ్యక్తి కవి కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. బుధవారం గూడూరు మండలం సీతానగరం ప్రాథమిక పాఠశాలలో ఆయన జన్మదినం సెప్టెంబర్ 9 సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ యాస ను వెక్కిరించే దశలో ఉన్నప్పుడు కొట్లాడిన వ్యక్తి కాళోజీ అని, బడి పలుకుల భాష కాదు, పలుకు బడుల భాష కావాలని దిక్కరాన్ని వెలుబుచ్చారని, తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం సెప్టెంబర్ 9ను అధికారికంగా జరపడం అభినందనీయమని అన్నారు.తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ భాషకు ప్రపంచ వేదికలపై గౌరవం దక్కుతుందని,ఎన్నో ప్రసిద్ధమైన పుస్తకాలు, రచనలు,సినిమాలు తెలంగాణ భాషలో రావడం మన భాషకు దక్కిన గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో 5వ తరగతి విద్యార్థినీ మిడతపల్లి రక్షిత.. స్పీచ్,పాటలతో అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయురాలు చర్ప దేవి, జన్ను రాజమౌళి, ఆశా వర్కర్లులు కవిత, రజితలు పాల్గొన్నారు.

# దళిత బహుజనులను గౌరవించాలి

### బీఆర్ఎస్‌లో ఉన్న దళితులు ఆలోచించాలి: ఇనుముల నాగరాజు



**దేవరుప్పుల, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)** దళిత, బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీకే ప్రజలు అండగా నిలవాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన గద్దర్, డాక్టర్ అందెశ్రీ, మందకృష్ణ మాదిగ, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య తదితరుల విషయంలో గతంలో చోటుచేసుకున్న పరిణామాలను గుర్తు చేస్తూ కేసీఆర్ వైఖరిని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి గద్దర్ అవార్డులు ప్రకటించడం, అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర గేయంగా ప్రకటించడం, గడ్డం ప్రసాద్‌ను స్పీకర్‌గా నియమించడం వంటి నిర్ణయాలను నాగరాజు ప్రస్తావించారు. దళిత బహుజనులను గౌరవిస్తే ప్రజల కోసం నిలబడతామని, కించపరిస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.

# గిర్నిబావిలో పిహెచ్‌సి ఏర్పాటు చేయాలని

# ఆరోగ్య శాఖ మంత్రికి ఎమ్మెల్యే దొంతి వినతి



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామం పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, గిర్నిబావిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వినతిపత్రం సమర్పించారు. బుధవారం హైదరాబాదులో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి ఎమ్మెల్యే జయతి మాధవరెడ్డి వినతిపత్రం అందజేసి పిహెచ్ సి ఏర్పాటు కోసం కృషి చేయాలని విన్నవించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయడం, అత్యవసర వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రతిపాదనను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు




**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఘనంగా నివాళులర్పించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప ప్రజాకవి అని అన్నారు. తన రచనల ద్వారా ప్రజల సమస్యలను, వారి భావాలను ప్రతిబింబించిన మహనీయుడిగా కాళోజీ చిరస్థాయిగా నిలిచి పోయారని పేర్కొన్నారు.తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాళోజీ చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, సామాజిక చైతన్యాన్ని తన రచనల ద్వారా ప్రజల్లో నింపిన కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాళోజీ జయంతిని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం ఆయనకు అందిస్తున్న గొప్ప గౌరవమని తెలిపారు. యువత కాళోజీ సాహిత్యం, ఆయన ఆశయాలను అధ్యయనం చేసి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె కిషోర్ కుమార్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,డి ఆర్వో విజయలక్ష్మి,డిపియార్వో ప్రేమలత మరియు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కేసులకు భయపడదు

### బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇల్లందుల సుదర్శన్




**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికేసులు పెట్టినా బిఆర్ ఎస్ పార్టీ భయపడేది లేదని ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇల్లందుల సుదర్శన్ అన్నారు. బిఆర్ఎస్ నాయకులను అసెంబ్లీలోకి రానివ్వకుండా,మహిళ ఎమ్మెల్యే లపై జరిగిన దాడికి నిరసనగా చిల్పూర్ మండలం చిన్నపెండ్యాలలో మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వంపై,సీఎం రేవంత్ రెడ్డి పై నిరసన వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన కేసులో పోలీ సులు కేసిరెడ్డి రాకేష్ రెడ్డి, జనగం యాదగిరి, మోటం రాజు, ఎడ్ల మహిపాల్, బూర్ల రాజేశ్వర్, నారగోని రాజు, ఎడ్ల రాజేష్, లింగారెడ్డి లపై కేసు నమోదు చేసారు. స్టేషన్ ఘనపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ప్రజాస్వామ్యం గెలి చిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకుడు ఇల్లందుల సుదర్శన్ మీడి యాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కేసులకు భయపడదని, కేసులకు భయపడేదిఉంటే ఆనాడు రాష్ట్రాన్ని సాధించుకోలేక పోయే వాళ్ళమని అన్నారు. అక్రమ అరెస్టుల వెనుక ఎవరున్నారో ప్రజలకు అందరికీ తెలుసని, కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి, దిష్టిబొమ్మలు దహనం చేస్తే వారిపై ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నిం చారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నల్ల టీ షర్టులు ధరించి నిరసన తెలిపితే తప్పులేదు కానీ, అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీ షర్టులు ధరిస్తే తప్పాఅని రేవంత్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా నిరసన తెలిపేహక్కు ఉంటుందని, దానిని కాలరాసే అధికారం కాంగ్రెస్ నాయకు లకు ఎవరు ఇచ్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొన్న రాజేష్, బాల గాని అనిల్ గౌడ్, నాయకులు బూర్ల విష్ణు, శీలం శ్యామ్, రంగు హరీష్,ఒగ్గు రాజు, పెద్ది రాజబాబు, రాహుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

### సూరారం పాఠశాలలోని బాలికలకు

# సైబర్ నేరాలపై జిల్లా షీటీం ఎస్సై అద్వర్యంలో అవగాహన



**మహదేవపూర్: సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** బుధవారం రోజున సూరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు పలిమెల పాఠశాలలోని విద్యార్థినిలకు సైబర్ నేరాలపై జిల్లా ఎస్సై సప్న కుమారి షీ టీం, అధ్వర్యంలో భరోసా అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై స్వప్న కుమారి విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, స్ట్రీట్ హరాస్మెంట్, మహిళలు మరియు బాలికల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షీటీం ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియాను అప్రమత్తంగా వినియోగించాలని పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, మహిళలు లేదా విద్యార్థినుల పట్ల ఎవరైనా అసభ్యంగా, అనుచితంగా ప్రవర్తించినా వెంటనే పోలీసులకు లేదా షీ టీంకు 8712658162 కు సమాచారం అందించాలని తెలిపారు. అదేవిధంగా ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యార్థినులకు భరోసా కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని, తల్లిదండ్రులు తమ చదువు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సై స్వప్న కుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై స్వప్న కుమారి, సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల హక్కుల కోసం జిల్లా అధ్యక్షుడు గులాం జావిద్ పోరాట పిలుపు

- రూ.3,000 గౌరవ వేతనం ఇవ్వాలి.
- శిలాఫలకాలపై వార్డు సభ్యుల పేర్లు ఉండాలి.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వార్డు సభ్యుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గులాం జావిద్ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా వార్డు సభ్యుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో వార్డు సభ్యుల సమస్యలు, హక్కులు, గౌరవం, ప్రభుత్వం నుంచి అందాల్సిన సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు. వార్డు సభ్యుల ప్రధాన డిమాండ్లలో భాగంగా ప్రతి వార్డు సభ్యునికి నెలకు రూ.3,000 గౌరవ వేతనం ఇవ్వాలని, అలాగే ఆయా వార్డుల్లో జరిగే అభివృద్ధి పనుల శిలాఫలకాలపై సంబంధిత వార్డు సభ్యుని పేరు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గులాం జావిద్ మాట్లాడుతూ జిల్లాలో ఏ వార్డు సభ్యుడికి ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి, వారి సమస్య పరిష్కారం కోసం ముందుండి పోరాడుతానని భరోసా ఇచ్చారు. వార్డు సభ్యులకు ఇవ్వాల్సిన గౌరవం, గుర్తింపు ఇవ్వకపోతే అవసరమైతే జిల్లా స్థాయిలో ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బోట్ల కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరై వార్డు సభ్యుల హక్కులు, సమస్యలపై తన మద్దతును తెలిపారు. వార్డు సభ్యుల ఐక్యతతోనే తమ హక్కులను సాధించుకోవచ్చని, అందరూ సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి కార్తీక్, ఉపసర్పంచ్ జిల్లా అధ్యక్షుడు దీపక్ ముండే, ఉపసర్పంచ్ అసిఫాబాద్ మండల అధ్యక్షుడు చిట్లి నారాయణతో పాటు రాష్ట్ర నాయకులు, వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

## రైతు బీమా 2026-27 క్లెయిమ్‌లపై కుంటాల వ్యవసాయ శాఖ కీలక మార్గదర్శకాలు




**కుంటాల, సెప్టెంబర్ 9(జనం సాక్షి ):** రైతు బీమా 2026-27 పాలసీ సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను కుంటాల మండల వ్యవసాయ శాఖ అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పాలసీ సంవత్సరంలో మరణించిన రైతుల కుటుంబాలకు బీమా పరిహారం వర్తించాలంటే సదరు రైతుకు 2025-26 పాలసీ సంవత్సరానికి చెల్లుబాటు అయ్యే ఎల్ఐసి ఐ డి తప్పనిసరిగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అలాగే సదరు రైతు 2026-27 పాలసీ సంవత్సరానికి కూడా పూర్తి బీమా అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ నిబంధనల ప్రకారం, మండల పరిధిలోని రైతు కుటుంబాలలో ఎవరైనా రైతులు ఆగస్టు14,2026 లేదా ఆ తర్వాతి తేదీల్లో మరణించి ఉంటే, వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించాలని కోరారు. మరణించిన రైతులకు సంబంధించిన వివరాలు, పత్రాలతో తమ పరిధిలోని ఏఈఓ (వ్యవసాయ విస్తరణ అధికారి) లేదా మండల వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఏఓ విక్రమ్ విజ్ఞప్తి చేశారు.

# వానాకాలం ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 9, జనంసాక్షి** వానాకాలం 2026--27 సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, ధాన్యం, గోనె సంచుల గుత్తేదారులు, ఎస్.డబ్ల్యు.సి. గోదాము మేనేజర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2026--27లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి, కొనుగోలు సీజన్ ప్రారంభమయ్యే నాటికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టి గోదాములను వినియోగానికి అనుకూలంగా సిద్ధం చేయాలని సూచించారు. గోదాములకు అవసరమైన సిబ్బంది, హమాలీలను ముందస్తుగానే సమకూర్చుకోవాలని, ఓ.పి.ఎం.ఎస్. రసీదులను ప్రతిరోజూ తప్పనిసరిగా క్లియర్ చేయాలని తెలిపారు. ధాన్యం రవాణాకు సంబంధించిన ధాన్యం, గోనె సంచుల గుత్తేదారులు అవసరమైన వాహనాలను ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. అన్ని వాహనాలకు జి.పి.ఎస్. అమర్చి, సీజన్ ప్రారంభమయ్యేలోపు సిద్ధంగా ఉంచాలని, ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఎలాంటి రవాణా సమస్యలు తలెత్తకుండా అవసరమైన సంఖ్యలో వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు అవసరమైన మేరకు హమాలీలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని ధాన్యం మిల్లింగ్ అనంతరం సి.ఎం.ఆర్. డెలివరీలను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, కొనుగోలు, నిల్వ, రవాణా, సి.ఎం.ఆర్. డెలివరీ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

## గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి ఎస్పీ అఖిల్ మహాజన్



**బోథ్ సెప్టెంబర్ 09(జనంసాక్షి)** గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. బోథ్ పరిచయ గార్డెన్‌లో బోథ్, బజార్‌హత్నూర్, నేరడిగొండ, సోనాల మండలాల గణపతి మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, 24 గంటలు వాలంటీర్లు ఉండేలా చూడాలన్నారు. మండపాల నిర్మాణంలో నాణ్యమైన, మన్నికైన వస్తువులు, విద్యుత్ వైర్లు వినియోగించాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత మైక్, సౌండ్ సిస్టమ్ వినియోగించరాదని, అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. బలవంతపు చందాలు, జూదం, లక్కీ డ్రాలు, టపాసుల కాల్చడం వంటి వాటికి తావివ్వకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. సమావేశంలో డీఎస్పీ ఎల్. జీవన్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.


## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**సిర్పూరు టి, సెప్టెంబర్ 09 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో, మండల విద్యాధికారి పర్శ చంద్రశేఖర్ ,ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని ఆయన కొనియాడారు. కేవలం చదువు మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా నూతన బోధనా పద్ధతులను అలవర్చుకుంటూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని కోరారు.ఉత్తమ అవార్డులు గ్రహించిన ఉపాధ్యాయుల సేవలు ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు, మండల విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు

### ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పెండం హరి శంకర్



**గూడూరు,సెప్టెంబర్09(జనంసాక్షి):** ప్రజల కోసం నిరంతరం పోరాడిన కాళోజి నారాయణ రావు ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పెండం హరి శంకర్ పేర్కొన్నారు. బుధవారం గూడూరు మండల కంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా పాఠశాలలో అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈసందర్భంగా హరి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ యాస గురించి,అప్పటి పదాలను గుర్తు చేస్తూ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికినవాడు. " అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక"- "పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా ఈ దేశానిది" అని అతని రాసినటువంటి అక్షరాలను ఈసందర్భంగా అయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, శరత్ బాబు,శ్రీనివాస్,శ్రీధర్, రాజు,వెంకటేశ్వర్లు,అనిల్, కుమార్,యాకలక్ష్మి, సులోచన,సంధ్యారాణి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్ల ఏర్పాటుపై డీపీఓ పరిశీలన

### బన్సపల్లి, గుండంపల్లిలో పర్యటన.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** దిలావర్‌పూర్ మండలంలోని బన్సపల్లి, గుండంపల్లి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న పుష్కర ఘాట్లను జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పుష్కర ఘాట్ల ఏర్పాటుకు సంబంధించిన స్థలాలు, చేపట్టాల్సిన ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలపై గ్రామ సర్పంచులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గుండంపల్లి సర్పంచ్ తక్కల రమణారెడ్డి, బన్సపల్లి సర్పంచ్ మల్లయ్యలు ఘాట్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను డీపీఓకు వివరించారు. అనంతరం బన్సపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ, సోక్‌పిట్లను డీపీఓ పరిశీలించారు. వాటి నిర్వహణ, వినియోగం, పారిశుధ్య పరిస్థితులపై సర్పంచ్ మల్లయ్యను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇంటింటికీ ఇంకుడు గుంతలు, ప్రతి పంటకు పంట కుంటలు, ప్రతి గ్రామానికి ఊట కుంటలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణకు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. డీపీఓ శ్రీనివాస్ పర్యటనలో మండల పంచాయతీ అధికారి గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, సౌందర్య, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో సినిమా షూటింగ్ సందడి



**పాలకుర్తి, సెప్టెంబర్ 09(జనంసాక్షి)** మహేష్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కనున్న కొత్త సినిమా షూటింగ్ బుధవారం పాలకుర్తి పరిసరాల్లో కొనసాగింది. స్థానిక తిరుమల సినిమా థియేటర్ హాలులో హీరో కార్తిక్ రాజు, హీరోయిన్ కాజల్ చౌదరి, ఇతర నటీనటులపై సన్నివేశాలను చిత్రీకరించారు. సినిమా షూటింగ్ ను చూసేందుకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ చిత్రానికి మేడారపు సుధాకర్ ప్రొడక్షన్ మేనేజర్ గా వ్యవహరించగా, గాలి కృష్ణ, శ్రీరామకృష్ణులు నిర్మాతలుగా వ్యవహరించారు. అదే విధంగా బలగం వేణు దర్శకత్వంలోనే ఎల్లమ్మ సినిమా సైతం తెరకెక్కనున్న నేపథ్యంలో మండలంలోని కొండాపురం, రాయపర్తి మండల కొలన్ పల్లి ప్రాంతాల్లోని గుట్టలను చిత్ర బృందం ప్రతినిధులు పరిశీలించారు. ఎత్తయిన ప్రాంతాల్లో పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మహేష్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతానికి ప్రత్యేక చరిత్రక నేపథ్యం ఉందని పాలకుర్తి పరిసరాల్లో ప్రొడక్షన్ 1 చిత్రం షూటింగ్ జరపడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని బిజెపి శ్రేణుల వినతి



**పాలకుర్తి, సెప్టెంబరు 09(జనంసాక్షి)** ఫీజు రీయింబర్స్మెంటు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ దేవా నాయక్‌కు ఆ పార్టీ శ్రేణులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్మెంటు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్రెడ్డి, వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్, మహేశ్, వినయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో "చెక్ పవర్" చిచ్చు

- సర్పంచ్, ఉప సర్పంచుల మధ్య తలెత్తుతున్న విభేదాలు
- ఇరువురి ఆధిపత్య పోరుతో గ్రామాల అభివృద్ధికి అడ్డంకి
- పనులు పూర్తయిన ఆమోదం పొందలేకపోతున్న బిల్లులు
- ప్రభుత్వ నిర్ణయంపై నెలకొంటున్న ఉత్కంఠ




**వెంకటాపూర్(రామప్ప ),సెప్టెంబర్9(జనం సాక్షి):-** గ్రామ పంచాయతీల పాలనలో ప్రస్తుతం చెక్ పవర్ వ్యవహారం పెద్ద తలనొప్పిగా మారింది.సర్పంచులు, ఉప సర్పంచుల మధ్య సఖ్యత లేకపోవడం మూలంగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల మంజూరీకి ఆమోదం లభించడం లేదు.కొన్ని గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచుల మధ్య విభేదాలు తారస్థాయికి చేరుకొని పరస్పరం ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలిసింది. ఉమ్మడి రాష్ట్రంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు మాత్రమే చెక్ పవర్ ఉండేది. అలాంటిది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాక కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఆ విధానానికి స్వస్తి పలికి, కార్యదర్శి స్థానంలో ఉప సర్పంచ్ కు చెక్ పవర్ ఇచ్చారు. దీంతో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పని చేపట్టిన దాని బిల్లు ఆమోదం పొందడానికి సర్పంచ్, ఉప సర్పంచుల అంగీకారం తప్పనిసరిగా మారింది. ఇదే ప్రజెంట్ గ్రామాల్లో సర్పంచ్,ఉప సర్పంచుల మధ్య గొడవలకు కారణమవుతోంది.వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఒక పార్టీకి చెందిన వ్యక్తి అయితే, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరో పార్టీకి చెందిన వారుగా ఉన్నారు. దీంతో పాలక మండలి సమావేశాల్లోనే కాకుండా బిల్లుల మంజూరు విషయంలో కూడా విభేదాలతో పాటు రాజకీయ కక్షలు వెలుగు చూస్తున్నాయి. సర్పంచులు తక్కువ డబ్బులు పెట్టి ఎక్కువ బిల్లులు రాస్తున్నారని ఉప సర్పంచులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు రూ.20 వేల పనికి రూ. 40 వేల బిల్లు తయారుచేసి సంతకం పెట్టమంటే తాము ఎలా సంతకం పెడతామని వారు ప్రశ్నిస్తున్నారు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో చేసిన పనులకు గాను బిల్లులు రాక పలువురు ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా సర్పంచుల వాదన మరోలా ఉంది. గ్రామంలో జరిగే సర్కారు కార్యక్రమాలు, నాయకుల పర్యటనలు, ఇతర సందర్భాల్లో అయ్యే చిన్న చిన్న ఖర్చులకు ప్రత్యేకంగా బిల్లు రాసే పరిస్థితి ఉండదని, అందుకే పూర్తయిన అభివృద్ధి పనుల బిల్లుల్లోనే ఆ ఖర్చులను కలుపుతున్నామని వారు చెబుతున్నారు. ఏదేమనప్పటికీ సర్పంచుల, ఉప సర్పంచుల మధ్య "చెక్ పవర్ "చిచ్చు పెడుతుంది. ఒకరికొకరికి సమన్వయం లేకుండా పోతుంది. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుంది. చేపట్టిన పనులకు బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు సైతం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇటీవల కాలంలో మండలంలోని ఓ గ్రామానికి చెందిన సర్పంచ్ పాలకమండలిలోని ఉపసర్పంచ్‌తో పాటు సభ్యులకు సైతం తెలియకుండా డబ్బులు డ్రా చేసినట్టు తెలిసింది. ఈ నేపథ్యం లో సదురు గ్రామానికి చెందిన పాలకమండలి సభ్యులు సర్పంచ్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలా చెప్పుకుంటూ పోతే మండలంలోని అనేక గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచుల మధ్య సమన్వయం లేక అభివృద్ధి పనుల బిల్లుల విషయంలో గొడవలు జరుగుతున్నట్టు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సర్పంచ్, ఉప సర్పంచుల మధ్య నెలకుంటున్న వివాదాలను నియంత్రించి గ్రామాల అభివృద్ధి జరిగే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వ నిర్ణయంపై నెలకొంటున్న ఉత్కంఠ**

సర్పంచ్, ఉప సర్పంచ్ చెక్ పవర్ విధానానికి మార్పులు చేయాలంటే పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. అదే అంశంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచనలో పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉప సర్పంచుల చెక్ పవర్ ను తొలగిస్తుందా? లేక ఒక నిర్దిష్ట గడువులోగా సంతకం చేయకపోతే ఆటోమేటిక్ గా బిల్లు ఆమోదం పొందే విధంగా నిబంధనను తీసుకొస్తుందా? అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే ప్రతిపాదనకు సర్పంచులు సంబరపడుతుంటే, ఉప సర్పంచులు మాత్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంటుంది. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే మరీ.

# జిల్లాలో పురాతన గ్రంథాల గుర్తింపు

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 9,జనంసాక్షి** జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, అరుదైన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి భద్రపరచే ప్రక్రియపై చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, మఠాలు, పరిశోధనా సంస్థలు, వ్యక్తుల వద్ద అందుబాటులో ఉన్న పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, చారిత్రక ప్రాధాన్యత కలిగిన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించేందుకు అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజల వద్ద ఉన్న అరుదైన గ్రంథాలు, పాత పత్రాలు, తాళపత్ర గ్రంథాల సమాచారాన్ని అధికారులకు అందించేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌లను శాస్త్రీయ పద్ధతులలో డిజిటలైజేషన్ చేసి, వాటి సమాచారాన్ని రక్షించడంతో పాటు, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కేంద్రీకృత ప్రదేశంలో భద్రపరిచి, కేంద్రీకృత డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, సంప్రదాయాలు, స్థానిక వారసత్వానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచేందుకు జ్ఞాన భారతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

# రిటైర్డ్ కార్మికులకు కనీస పెన్షన్ 15వేల రూపాయలు చెల్లించాలి

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య



శ్రీరాంపూర్(జనంసాక్షి):సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కనీస పెన్షన్ 15 వేయిల రూపాయలు చెల్లించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ,సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డు యాజమాన్యాన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజ్జెల్లి వెంకటయ్య డిమాండ్ చేశారు.బుధవారం నస్పూర్ కాలనీలోని సింగరేణి గార్డెన్లో విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న అధ్యక్షతన మహా సమ్మేళణం నిర్వహించారు.ఈ సమ్మేళణలో అధ్యక్షులు గజ్జెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి కృష్ణ,గౌరవ సలహాదారు పెట్టం లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు.సింగరేణిలో 84045 వేల మంది విశ్రాంత ఉద్యోగులున్నారని,కోలిండియా వ్యాప్తంగా 5లక్షల మంది పెన్షనాదారులున్నారని తెలిపారు.1999లో మొదలైన కోల్మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ 25 సంవత్సరాలకుగా ఒక్క రూపాయి కూడా పెరగలేదన్నారు.ప్రతీ 3 సంవత్సరాలకు ఒక సారి పెన్షన్ పెంచాల్సిన కేంద్ర సీఎంపీఎఫ్ యాజమాన్యం పెంచకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు.9 రాష్ట్రాల్లో బొగ్గు గని రిటైర్డ్ కార్మికులు 300 రూపాయల పెన్షన్ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే కోలిండియా సీఎంపీఎఫ్ యాజమాన్యం రిటైర్డ్ కార్మికులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలన్నారు.చాలీ చాలని పెన్షన్తో రిటైర్డ్ కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు సింగరేణిలో సీఆర్ఎస్, వీఆర్ఎస్, గోల్డెన్ హ్యాండ్ షేక్ పథకాల ద్వారా కార్మికులను నిర్భందంగా సంస్థ నుంచి బయటికి గెంటివేశారన్నారు. సింగరేణిలో 16900 మంది కార్మికులు 1000 రూపాయల లోపు పెన్షన్ పొందుతున్నారన్నారు. ఉచిత హామీలు అమలు చేస్తున్న ప్రభుత్వాలకు రిటైర్డ్ కార్మికుల పెన్షన్ భారంగా ఉండనడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ వేతనాల్లో నుంచి రికవరీ చేసిన డబ్బులే తమక పెన్షన్గా చెల్లిస్తున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు.సింగరేణిలో మెడికల్ కార్డులు (సీపీఆర్ఎంఎస్) వైద్యం ఖర్చులు కార్మికులకు 8 లక్షలు,అధికారులకు 25 లక్షలు వర్తింప చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.రిటైర్డ్ కార్మికులకు కుడా అధికారులకు చెల్లిస్తున్న మాదిరిగా 25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.గ్రాట్యూటీ 20 లక్షల అమలు కార్మికులకు కూడా 2017 నుంచి అమలు చేయాలన్నారు.సింగరేణిలో కాళీ స్థలాలు రిటైర్డ్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలని,అన్ని బ్యాంకులు రిటైర్డ్ కార్మికులకు ప్రమాద భీమా 30 లక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆత్మీయ సమేమళణలో 22 తీర్మానాలు చేశారు.తమ డిమాండ్లను సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు చైర్మన్,కోలిండియా చైర్మెన్కు బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్రెడ్డికి అందిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు నల్లగొండ సదాశివచారి, గంగన్న, కోశాధికారి పూసాల వెంకటరత్నం, నాయకులు లక్ష్మీనారాయణ, దొంతుల సాయి,సుంకరి రమేష్, రాజమల్లు, రవీందర్రెడ్డి, కృష్ణ, ప్రమోద్,హన్మంతరావు, సాయన్న, రామయ్య, మల్లేష్, సారయ్య, వెంకటరత్నం, యాదిరెడ్డి, కృష్ణారెడ్డి, సత్తయ్య, సత్యనారాయణ, వీరాచారి, కొమురయ్య, మధుసుధర్, సంకర్, వైకుంటం, జ్ఞాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం



పెద్దవంగర సెప్టెంబర్ 09(జనం సాక్షి ) పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి.జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్ చారి,ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందించారు.తరువాత వారు మాట్లాడుతూ.15 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా 40లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా విద్యార్థులు గత పన్నెండు ఏళ్ళుగా తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని,ఉన్నత చదువులు మధ్యలోనే ఆపివేసి డ్రాపౌట్స్ గా మిగిలిపోతున్నారని, స్కాలర్షిప్పులు భిక్ష కాదు ప్రభుత్వ బాధ్యత అని గుర్తెరిగి వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని అలాగే భూభారతి 22ఏ కొత్త చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ, మండల ప్రధాన కార్యదర్శి ముఖేష్, మండల కార్యదర్శి సుధాకర్, శంకర్, సందీప్, మండల నాయకులు గణేష్, పుల్లయ్య, బాలు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్లకు సౌండ్ బాక్స్లు పెట్టరాదు

# టేకుమట్ల ఎస్సై జి అమూల్య హెచ్చరిక



టేకుమట్ల సెప్టెంబర్ 09 జనంసాక్షి టేకుమట్ల ఎస్ఐ జి అమూల్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించగా ట్రాక్టర్లకు సౌండ్ బాక్సులు పెట్టుకొని పాటలు పెట్టుకుని వస్తుండగా అట్టి సౌండ్ బాక్స్ లను తొలగించి ఫైన్ వేసి పంపించడం జరిగింది. ఇకమీదట ఏ వాహనాలు గాని సౌండ్ బాక్సు పెట్టుకొని పాటలు పెట్టుకొని వచ్చినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అమూల్య తెలిపారు వాహనాలు నడుపుతున్న వారు బ్లూటూత్ ద్వారా పాటలు వినడం గాని మొబైల్ మాట్లడటం ఇయర్ ఫోన్స్ ద్వారా పాటలు వినడం ఫోన్ మాట్లాడడం చేయవద్దని ఒకవేళ నిబంధనలు పాటించినట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ కాగితాలు ఇన్సూరెన్స్ ఉండాలని ప్రతి డ్రైవర్కు డ్రైవింగ్ లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలని వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఎవరికీ వాహనాలు ఇవ్వవద్దని మైనర్లు వాహనాలు నడిపితే వాహనం సిజ్ చేసి తల్లితండ్రులకు కౌన్సిలింగ్ చేసిన తరువాత వాహనం అప్పగించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 9, జనంసాక్షి తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములులతో కలిసి హాజరై కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాడని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని, తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కాళోజీ నారాయణరావు బహు బాషా కోవిదులు అని, కవిగా, రచయితగా తెలుగుతో పాటు వివిధ భాషలలో హ్యూమన్ రైట్స్, కుల వివక్ష లేని సమాజంపై రచనలు చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ రావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



దేవరుప్పుల, సెప్టెంబర్ 9 (జనం సాక్షి): తండాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా తండా డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు చేసి, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సేవాలాల్ సేన నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధారావత్ తండాలో బుధవారం సేవాలాల్ సేన 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు కునుసోత్ బిక్కు నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరించి సేవాలాల్ మహారాజ్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షుడు ధారావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తండాల్లో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ధారావత్ ప్రకాష్ నాయక్, ధరావత్ స్వామి నాయక్, వాంకుడోత్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ గేమ నాయక్ కీమా నాయక్, వార్డు సభ్యులు కునుసోతు లింగ, మధుకర్, మండల మోర్చ అధ్యక్షుడు మూడ అన్వేష్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవు నాయక్, కునుసోతు రాము, ధరావత్ శ్రీను, గ్రామ సిబ్బంది యాదమ్మ, కల తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడు.....ఆచూకీ తెలిస్తే తెలపండి

సారంగాపూర్,సెప్టెంబర్9(జనం సాక్షి) సారంగాపూర్ మండలం హనుమాన్ తాండ గ్రామానికి చెందిన జాదవ్ దినేష్ బాలుడు మంగళవారం సాయంత్రం నిర్మల్లో తప్పిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎవరైనా చూసినట్లయితే సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఆచూకీ అందినవారు . ఈ సెల్ నంబర్లకు 9000097125 , 9492277255 తెలియజేయాలి అన్నారు.



# నిప్పుకనిక ‘ఐలమ్మ’



ఐలమ్మ పంట సాగు చేసింది. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రాంతంలో నిర్మించపడుతున్నది. దొరలకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలు చూసి ఐలమ్మ కమ్యూనిస్టుపార్టీలో ఐలమ్మ కుటుంబం చేరింది. సంఘం పేరుతో కార్యక్రమాలు జరుగుతున్నాయి. వాటిలో ఐలమ్మ చురుగ్గా పాల్గొనేది.ఇది చూసిన శేషగిరిరావు విస్నూర్ దేశముఖ్ రామచంద్రారెడ్డికి ఐలమ్మపై ఫిర్యాదు చేశాడు. ఐలమ్మ వల్ల పాలకుర్తిలో ఉద్యమం బలపడుతుందని, స్థానికులైన జీడి సోమనర్సయ్య లాంటి యువకిశోరాలు దొరలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని తెలిపాడు. దీంతో ఐలమ్మను, పార్టీని విచ్ఛిన్నం చేయాలనే కుట్రలు చేశారు.పాలకుర్తిలో 1945లో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా సభను పెట్టాలని నిర్ణయించారు. ఇది సక్సెస్ అయితే తమకు నూకలు చెల్లుతాయని తమ ఆధిపత్యానికి గండి పడుతుందని గ్రహించిన దేశముఖ్ గుండాలను పురామాయించాడు. వారు పాలకుర్తి వీధుల్లో తిరుగుతూ కమ్యూనిస్టు నాయకుడైన ఆరుట్ల రాంచంద్రారెడ్డిని చంపుతామని బహిరంగంగా హెచ్చరించారు. కమ్యూనిస్టు నాయకులు తమ సభకు, నాయకులకు రక్షణ కల్పించాలని కోరినప్పటికి పోలీసులు నిరాకరించారు. తగిన బంధోబస్తు లేదని చెప్పి దేశముఖ్ కు అనుకూలంగా వ్యవహరించారు. దీంతో పాలకుర్తిలో ఓ చోట సభ ప్రారంభం కాగనే దేశముఖ్ గుండాలు అల్లరి సృష్టించారు. ఆరుట్లపై దాడికి దిగేలోపే ఆంధ్రమహాసభ కార్యకర్తలు ఆ గుండాలపై ప్రతిదాడికి దిగి వారిని తరిమికొట్టారు. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఆరుట్లను జాగ్రత్తగా మారేవేశంలో వావిలాలకు పంపారు. తమ అనుచరులను చంపే ప్రయత్నం చేశారని దేశముఖ్ కుట్ర చేసి కేసు పెట్టించాడు. నాయకుల్ని అరెస్ట్ చేసి జైలుకు పంపారు.ఈ నేపథ్యంలోనే ఐలమ్మ పండిస్తున్న భూమిని, పంటను కాజేయాలని దేశముఖ్ తప్పుడు పత్రాలు సృష్టించి ఐలమ్మ భూమి తనదేనని బెదిరింప చేశాడు. అప్పటికే ఐలమ్మ భర్త నర్సయ్య, కొడుకులు సోమయ్య, లచ్చయ్యలు కుట్ర కేసులో జైల్లో ఉన్నారు. ఒంటరిగా ఉన్న ఐలమ్మను దెబ్బతీస్తే ఆటు ఐలమ్మ కుటుంబం ఇటు కమ్యూనిస్టు ఉద్యమం దెబ్బతింటుందని భూస్వాములు ఎత్తులు వేశారు. ఐలమ్మ ధైర్యంతో ముందుకెళ్లింది. కమ్యూనిస్టు నాయకుల్ని కలిసింది. తమ భూమి సంబంధించిన వివాదాన్ని చెప్పింది. నల్లగొండ జిల్లా నాయకత్వం సీరియస్ తీసుకొని భూమి రక్షించేందుకు ప్రణాళిక రూపొందించారు. పాలకుర్తికి వచ్చి ఐలమ్మకు, స్థానిక పార్టీకి రక్షణగా అగ్రనాయకత్వం నిలిచింది. పాలకుర్తి ఆర్గనైజర్ చకిలం యాదగిరిరావు, జిల్లా పార్టీ కార్యదర్శి దేవుళ్లపల్లి వెంకటేశ్వర్రావు, బీంరెడ్డి నర్సింహారెడ్డి, ఎర్రంరెడ్డి మోహన్రెడ్డిలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, వాలంటీర్లు పాలకుర్తికి చేరుకున్నారు. ఐలమ్మ ఇంట్లోనే ఉంటూ ఆ ఇంటిని పార్టీ కార్యలయంగా మార్చారు. దేశముఖ్ ఎత్తుగడలను పసిగడుతూ వచ్చారు. 1945 నవంబర్ నెలలో ఐలమ్మ భూమిలో పండిన ధాన్యాన్ని దోచుకురమ్మని గుండాలు పాలకుర్తికి పంపాడు. భూమిలో అడుగుపెట్టిన ఆ గుండాలను ఆంధ్రమహాసభ నాయకత్వం సమిష్టిగా ఎదుర్కోన్నది. వారిని తరిమివేసి పంటను కోసి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీమ్ రెడ్డి నర్సింహారెడ్డి లాంటి నాయకులు సైతం ధాన్యబస్తాలను భుజాలపై మోసారు. పారిపోయిన గుండాలు దేశ్ముఖ్ కు విషయం చెప్పటంతో పోలీసులను పంపించి నాయకుల్ని అరెస్ట్ చేయిం చాడు. ఆ నాయకుల్ని చిత్రహింసలకు గురిచేశారు.ఎన్ని ఎత్తులు వేసిన దేశముఖ్ ఒటమి పాలవ్వక తప్పలేదు. దీంతో పాలకుర్తి గ్రామంపై దాడులు చేయించాడు. ఐలమ్మ ఇంటి దోచారు. కార్యకర్తల ఇండ్లకు నిప్పు పెట్టారు. ఐలమ్మ కూతురు సోమనర్సమ్మపై అత్యాచారానికి పాల్పడ్డారు దేశముఖ్ గుండాలు. అనేక దాడులు, దౌర్జన్యాలను ఎదుర్కోని నిలబడ్డారు. ఐలమ్మ పోరాటం ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారి పోరాటాలు ఉధృతమై భూస్వాములు పట్నాల బాట పట్టారు. ఐలమ్మ ఇల్లే కేంద్రం గా ఉద్యమ విస్తరణ జరిగింది. ఐలమ్మ కొడుకులు దళ కమాండర్లుగా ఎదిగారు. ఐలమ్మ భూ పోరాటంతో సాయుధ పోరాటం జరిగింది. వేలాది ఎకరాలు భూములు ప్రజలకు పంచబడి గ్రామ స్వరాజ్యలేర్పాడ్డాయి. ఐలమ్మ ఉద్యమానికి కొండంగా అండగా నిలబడి చరిత్రలో కమ్యూనిస్టు ఐలమ్మగా నిలిచిపోయింది. ఐలమ్మ వృద్ధాప్యంతో 90 ఏండ్ల వయస్సులో సెప్టెంబర్ 10న 1985లో కన్నుమూసింది. ఆమె మరణాంతరం పాలకుర్తిలో స్మారకభవనం, స్మారక స్థూపం విరించబడ్డాయి. 2015లో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని వామపక్ష పార్టీలు ఉమ్మడిగా ఆవిష్కరించారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు

ఇరు వర్గాలు ఎదురెదురుపడ్డాయి.అక్కడ జరిగిన ఘర్షణలో, సామల పవన్ ముద్దేపాక మనోజ్ బైక్ నుండి కత్తిని తీసుకుని మేకల గౌతమ్‌పై దాడికి దిగాడు. స్టీల్ కత్తితో గౌతమ్ ఛాతీ క్రింది మరియు ఛాతీ పై భాగంలో, చంక భాగంలో తీవ్రంగా పొడవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. అడ్డువచ్చిన రోహిత్‌పై కూడా చంపే ఉద్దేశంతో దాడి చేయడంతో అతని ఎడమ కాలుకు తీవ్ర గాయమైంది. ఘటనా స్థలానికి కొద్ది దూరం లో బైక్‌లు, మరియు కత్తిని చెట్ల పొదల్లో పడేసి నిందితులు పరారయ్యారు.ఈనెల 09 న ఆర్టిఏ జంక్షన్ వద్ద మామునూర్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి తప్పించుకునేందుకు యత్నించిన నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన నిందితులు సామల పవన్,ఈద జానకి రామ్, ముద్దేపాక మనోజ్ ,ఎస్‌డి. హుస్సేన్ లు. వీరి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన డిజిటల్ ఆధారాలు కలిగిన అయిదు సెల్ ఫోన్లు నేరానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు మరియు కత్తి ఆధారాలను స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఇట్టి నేరాన్ని ఛేదించి నెరస్థులను పట్టుకోవడం లో ప్రతిభ కనపరచిన మామనూర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పర్వతగిరి సర్కిల్ – ఇన్స్పెక్టర్ సంతోష్ , ఎస్సై లు, ప్రవీణ్, నిస్సార్ పాష, హరి శంకర్ మరియు కానిస్టేబుల్ లు రవి, మంగిలాల్, మోహన్, రమ్య, ముజామీల్ అలీ, కరుణాకర్, శ్రీనివాస్, మురళి, సంపత్, రాజేందర్, భాను మరియు ఏ ఏ ఓ సల్మాన్ పాష ను ఏసిపి మామూనూర్ మరియు డీసీపీ ఈస్ట్ జోన్ అభినందించారు.



## ఎస్ఐఆర్ పకడ్బందీగా.. పారదర్శకంగా పూర్తి చేయాలి

- **అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండాలి: సీఈఓ సుదర్శన్‌రెడ్డి**

**నిర్మల్ బ్యూరో, సెప్టెంబరు 9: (జనంసాక్షి) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పారదర్శకంగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్‌లోని అంబేద్కర్ భవన్‌లో కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలని, మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు. ఓటర్ల పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో తప్పులుంటే సరిచేయాలని, ఇంటింటి సర్వేలో సేకరించిన వివరాలను ధ్రువీకరించిన తర్వాతే మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపట్టాలని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహిస్తున్నామని కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, తహసీల్దార్ రాజు పాల్గొన్నారు.

# రూ.37 లక్షల స్కెచ్‌కు బ్రేక్!

వీడీసీ కమిటీ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా పత్రాలు సిద్ధం చేసి, కొందరి సంతకాలను ఫోర్జరీ చేసి ఐటీడీఏ అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? ఎవరి సంతకాలు ఫోర్జరీ అయ్యాయి? పత్రాలు ఎప్పుడు, ఎక్కడ తయారయ్యాయి? అనే అంశాలు అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

**‘జనంసాక్షి’ వెలుగులోకి తేవడంతో కథ అడ్డం తిరిగిందా?**

రూ. 37 లక్షల పనుల వ్యవహారంలోని అనుమానాస్పద పరిణామాలను ‘జనంసాక్షి’ వెలుగులోకి తీసుకురావడంతో వ్యవహారం ఒక్కసారిగా మలుపు తిరిగింది. ఇంతకాలం సాగిన పనులపై ప్రశ్నలు తలెత్తడంతో అధికారులు దృష్టి సారించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోపణలు బయటపడటంతో అసలు పత్రాలు, తీర్మానాలు, సంతకాల వ్యవహారం వెలుగులోకి వస్తుందన్న ఆందోళనతోనే హడావుడిగా కొత్త వీడీసీ కమిటీని ఏర్పాటు చేశారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

**మంగళవారం హడావుడిగా కొత్త కమిటీ..**

తమపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో మంగళవారం యుద్ధప్రాతిపదికన గ్రామసభ నిర్వహించి కొత్త వీడీసీ కమిటీని ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. కొత్త కమిటీ ఏర్పాటు చేయడం ఒక అంశమైతే.. గతంలో కమిటీ ఉన్నట్లు చూపుతూ చేసిన తీర్మానాలు, సంతకాలు, వాటి ఆధారంగా చేపట్టిన పనుల సంగతేంటన్న ప్రశ్నకు మాత్రం సమాధానం రావాల్సి ఉంది.

**కమిటీ ఏర్పాటుతో ఫోర్జరీ మాయం అవుతుందా?**

కొత్త వీడీసీ కమిటీని ఏర్పాటు చేయడంతో గత వ్యవహారానికి తెరపడినట్లేనా? ఫోర్జరీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సంతకాల సంగతేంటి? గతంలో చేసిన తీర్మానాలు నిజమైనవేనా? వాటిపై సంతకాలు చేసిన వ్యక్తులు నిజంగానే సంతకాలు చేశారా? పనులకు సంబంధించిన రికార్డుల్లో మార్పులు, చేర్పులు జరిగాయా? అన్న అంశాలపై విచారణ జరగాల్సి ఉంది.

**విచారణ అధికారిని కేటాయించాం : డీఎల్‌పీఓ**

మేడిపల్లి వ్యవహారంపై ‘జనంసాక్షి’ కథనాల నేపథ్యంలో విచారణ అధికారిని కేటాయించామని డీఎల్‌పీఓ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. ఆయన క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, సంబంధిత రికార్డులను పరిశీలించి నివేదిక సమర్పిస్తారని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు విచారణాధికారి ఎలాంటి అంశాలను పరిశీలిస్తారు? గ్రామసభ తీర్మానాలు, వీఎస్‌సీ రికార్డులు, సంతకాలు, ఐటీడీఏ నిధుల మంజూరు ప్రక్రియ, పనుల అమలు తదితర అంశాలపై విచారణ జరుగుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

**నివేదికలో ఏం తేలనుంది?**

రూ. 37 లక్షల నిధుల మంజూరు వెనుక అసలు ప్రక్రియ ఏమిటి? నిబంధనలు పాటించారా? ఫోర్జరీ సంతకాల ఆరోపణల్లో వాస్తవమెంత? వీఎస్‌సీ కమిటీని గతంలోనే ఏర్పాటు చేశారా? లేక తర్వాత రికార్డులు సృష్టించారా? పనులకు సంబంధించి ఎవరు ప్రతిపాదనలు చేశారు? ఎవరి ఆధ్వర్యంలో పనులు చేపట్టారు? వంటి కీలక ప్రశ్నలకు విచారణ నివేదిక సమాధానం చెప్పాల్సి ఉంది. ‘జనంసాక్షి’ వెలుగులోకి తెచ్చిన ఈ వ్యవహారంపై అధికారులు విచారణకు శ్రీకారం చుట్టడంతో.. మేడిపల్లి రూ. 37 లక్షల నిధుల గుట్టు రట్టవుతుందా? లేక నివేదికతోనే వ్యవహారం ముగుస్తుందా? అన్నది వేచి చూడాలి. ముఖ్యంగా ఫోర్జరీ సంతకాల ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలతోపాటు చట్టపరమైన చర్యలు ఉంటాయా అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది.

## ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

**ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**



**బెల్లంపల్లి, సెప్టెం బర్ 9, (జనంసాక్షి) :** ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఎంసి పిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు చెప్పేది ఒకటైతే ఇక్కడ బిఎల్వోలు చెప్పేది మరొకటి లాగా ఉందన్నారు. ప్రభుత్వాలు 11 పత్రాలలో ఏదైనా ఒకటి తీసుకురమ్మని చెబుతూ ఉంటే ఎస్ఐఆర్ ప్రక్రియ చేస్తున్న బిఎల్ఓ వద్దకు వెళ్లేసరికి ఆ నమూనా పేపర్లో ఆధార్ కార్డు, పాన్ కార్డు అనేది లేకున్నా కూడా అదనంగా వారికీ ఇష్టం వచ్చినట్టు అవి తేవాలని, ఇవి తేవాలని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ ఉన్నారు.

## మొక్కే రేపటి ఊపిరి

**మేయర్ దర్ని మధుకర్...**



నస్పూర్(జనంసాక్షి): ఒక మొక్క నాటుతే అది రేపటి ఊపిరి అవుతుందని మేయర్ దర్ని మధుకర్ అన్నాడు.ఇంటి ఆవరణలో నాటిన చిన్న మొక్క భవిష్యత్తులో నీడనిచ్చి మహావృక్షంగా మారుతుందని,పచ్చని భవిష్యత్తుకు బాటలు ఇస్తుందని,హరిత మంచిర్యాల లక్ష్యంగా మున్సిపల్ కార్పొరేషన్ ముందడుగు వేస్తుందని అన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ లో ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని మేయర్ దర్ని మధుకర్ బుధవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రతి కుటుంబం పచ్చదనానికి ఒక ప్రతినిధిగా మారాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి కుటుంబానికి రెండు మొక్కలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.మొక్క నాటడమే కాకుండా పెంచి, సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,అధికారులు సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా మందాడే శివరాం

కెరమెరి,సెప్టెంబర్9 (జనంసాక్షి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వార్డు సభ్యుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా కెరమెరి మండలం ఖైరీ గ్రామపంచాయతీకి చెందిన మందాడే శివరాం ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎం గార్డెన్‌లో నిర్వహించిన ఫోరం సమావేశంలో ఆయనను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఫోరం జిల్లా అధ్యక్షుడు గులాం జావీద్, రాష్ట్ర అధ్యక్షుడు బుర్రు సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మందాడే శివరాంను ఫోరం నాయకులు, సభ్యులు అభినందించారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా నాయకులకు శివరాం కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారి హక్కుల సాధన కోసం ఫోరం ఆధ్వర్యంలో ఐక్యంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

# అత్యవసరం ఉన్న వ్యక్తికి రక్తదానం



సారంగాపూర్, సెప్టెంబర్ 9(జనం సాక్షి) : అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అభినందనీయమని దిశ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల భూమేష్ అన్నారు. సారంగాపూర్ గ్రామానికి చెందిన భూమేష్ అరుదుగా లభించే ఒ'నెగటివ్ రక్తగ్రూప్‌కు చెందిన రక్తాన్ని అత్యవసర సమయంలో కావేరి వాలంటరీ బ్లడ్ బ్యాంకులో దానం చేశారు.

ఎమర్జెన్సీ సమయాల్లో రక్తం అవసరమైన వారికి గతంలోనూ పలుమార్లు అత్యవసరంగా రక్తదానం చేసి ఆదుకున్నట్లు తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ, యువత రక్తదానంపై అవగాహన పెంచుకుని, అత్యవసర సమయాల్లో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.

## రహదారి ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ పరిశీలన



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జిల్లాలో రహదారి ప్రమాదాలను తగ్గించి ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో రేగొండ నుంచి మహాదేవ్ పూర్ వరకు గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ను వివిధ శాఖల టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు పోలీస్, రవాణా, నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ పరిశీలన చేపట్టారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలు, రహదారి పరిస్థితులు, మలుపులు, వాహనాల వేగం తదితర అంశాలను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, రేడియంట్ సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు మలుపుల విస్తరణ వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్లాక్ స్పాట్స్ వద్ద తక్షణ, శాశ్వత నివారణ చర్యలను సమన్వయంతో చేపట్టి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# ఖరీఫ్ కొనుగోళ్లకు ముందస్తు ప్రణాళిక

● జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ బ్యూరో, సెప్టెంబరు 9 (జనంసాక్షి) : ఖరీఫ్ పంటల కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. గతంలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈసారి రైతులకు ఎలాంటి ఇబ్బందులు, జాప్యం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మండలాల వారీగా పంటల సాగు విస్తీర్ణం, అంచనా దిగుబడి వివరాలు సేకరించి అవసరమైన మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాల్లో మౌలిక వసతులు, సిబ్బందిని ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. గోదాముల్లో ఉన్న ధాన్యాన్ని నిబంధనల మేరకు తరలించి కొత్త ధాన్యం నిల్వకు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా వ్యవసాయ, పౌరసరఫరాలు, మార్క్‌ఫెడ్, డీఆర్‌డీవీ, బ్యాంకింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ టౌన్ ,సెప్టెంబర్ 9 (జనంసాక్షి) : కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. చేశారు. సీసీ కెమెరాల పనితీరు చూశారు. అగ్నిమాపక వ్యవస్థ పనితీరు తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గంగ్రేత్ రమేష్, సిరికొండ రమేష్, మజార్, ముజాహిద్ శ్రావణ్, అజార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సోమేశ్వర స్వామికి వెండి పడిగే సమర్పణం

పాలకుర్తి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వయంభు, శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారికి బుధవారం భక్తుడు మిశ్రమ వెండి నాగ పడిగేను సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రానికి చెందిన భక్తుడు అరూరి రవి- భార్గవి దంపతులు స్వామివారికి రూ. 38 వేల విలువైన14 తులాల మిశ్రమ వెండి నాగ పడిగేను సమర్పించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి. అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

దేవరుప్పుల, సెప్టెంబర్ 9 (జనం సాక్షి): మండలంలోని కడవెండి గ్రామంలో వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.


# సిపిఎస్‌ను తక్షణమే రద్దు చేయాలి

● కాలయాపన కమిటీలు వద్దు.
● టిఎస్సీపిఎస్ఈయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిచంద్ర డిమాండ్.



గూడూరు, సెప్టెంబర్ 09 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని తక్షణమే రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేసిందని గుర్తుచేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక కాలయాపన చేయడం సరికాదన్నారు. సిపిఎస్ రద్దు పరిశీలనకై ప్రభుత్వం కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించడం కేవలం కాలయాపన కోసమేనని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. రిపోర్టు ఎప్పుడు వస్తుందో తెలియని కమిటీలు వేసి సమస్యను నాన్చడం వల్ల రాష్ట్రంలోని 2,60,000 మంది సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల ఆగస్టు 23న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా నిర్వహించిన 'జన జాగరణ సభ'కు లక్ష మందికి పైగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరై తమ ఆకాంక్షను చాటారని, ఆ ఉద్యమ స్ఫూర్తిని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రభుత్వం ఇకనైనా నాన్చుడు ధోరణి వీడి, ఎలాంటి కమిటీలతో సంబంధం లేకుండా సిపిఎస్ రద్దు నిర్ణయాన్ని తక్షణమే ప్రకటించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రవిచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు



టేకుమట్ల సెప్టెంబర్ 09 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి దుబ్యాల గ్రామ పంచాయతీలలో అక్షర జ్యోతి కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలను పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ వ్యాసనవేణి శ్రీ లేఖ సతీష్ రావు ఏపీవో రమేష్ పంచాయతీ కార్యదర్శి ఎంబాడి స్వామి టెక్నికల్ అసిస్టెంట్ దుబ్యాల సర్పంచ్ సంగీ అంజలి ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఆయా గ్రామాలలో సర్పంచ్లు ఉపసర్పంచ్లు వార్డ్ నెంబర్లు ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం వారు ఇరువురు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకుంటూ వారు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పెద్దంపల్లి ఉప సర్పంచ్ శాస్త్రాల సమ్మయ్య వార్డ్ మెంబర్లు బొల్లికొండ చిన్న రాజయ్య బొంగోని వైష్ణవి నరేష్ కొడారి సుజాత రాజు అంబుల కుమారస్వామి దుబ్యాల గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తాండూరులో ఘోర రోడ్డు ప్రమాదం

గోలేటి సి.హెచ్.పి కాంట్రాక్ట్ కార్మికుడు మృతి



తాండూర్, సెప్టెంబర్ 09(జనం సాక్షి ) : తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామానికి చెందిన గోలేటి సి హెచ్ పి కాంట్రాక్ట్ కార్మికుడు మేకల రాజేశం (32) బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. పోలీసులు, మృతుడి భార్య మేకల మౌనిక తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం ఉదయం 6:30 గంటల సమయంలో రాజేశం తన టూ వీలర్ బైక్‌పై బోయపల్లి నుండి గోలేటి గనికి విధులకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇండియన్ దాబా సమీపానికి చేరుకోగానే, బెల్లంపల్లి నుండి ఐబీ తాండూర్ వైపు అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన ఎర్టిగా కార్ (టీఎస్ 01 ఈ పి 3493) రాజేశం బైక్‌ను వెనుక నుండి బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాజేశం తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే పడిపోయారు. స్థానికుడు ఇప్ప దీపక్ రాజ్ ఇచ్చిన సమాచారంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన 108 అంబులెన్స్‌లో ఆయనను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల తరలిస్తుండగా ఉదయం 7:30 గంటల ప్రాంతంలో మార్గమధ్యంలోనే రాజేశం శ్వాస విడిచారు.